# సినీ ఎన్‌కౌంటర్

మే- 2011

## టాలీవుడ్ హీరోలు కాంబినేషన్లు

వెల-15/-

## కొడుకు కెరీర్ కోసం చిరు సినీ రంగప్రవేశం

## చిరుకు పోటీగా నాగబాబు, పవన్

## శ్రీకాంత్‌ను వేడెక్కిస్తున్న ఛార్మి



# సినీ ఎన్‌కౌంటర్

## ఫొటో స్టోరీ




# కన్నెపిల్ల సోకు... గుండెల్లో బాకు...







ఒకప్పుడు టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగి
ఆ తరువాత బాలీవుడ్‌కి వెళ్లిపోయి....
అక్కడ ఛీ కొడితే.... తిరిగి టాలీవుడ్‌లో పడిన
ఓ భీభత్సమైన దర్శకుడు తీస్తున్న
కొత్త సినిమా.....

## కన్నెపిల్ల సోకు... గుండెల్లో బాకు...

కానీ చివరకు ఈ టైటిల్‌లానే
దర్శకుడు బ్లూ ఫిలిం రాకెట్‌లో
ఇరుక్కుపోయాడు...
ప్రస్తుతం ముంబయి చెక్కేసిన
ఆ క్రియేటివ్ దర్శకుడి రియల్ స్టోరీ ఇది.



# కొడుకు కెరీర్ కోసం చిరు సినీ రంగప్రవేశం

**హెడ్డింగ్** చూసి మెగాస్టార్ మళ్లీ రంగప్రవేశం చేస్తున్నాడని సందేహ పడ్డారా... అయితే అది త్వరలో జరగవచ్చుమో.. గాని ఇప్పుడు అది మ్యాటర్ కాదు లెండి... 'ఆరెంజ్' ఫ్లాప్ తర్వాత డీలాపడిన తనయుడు రామ్‌చరణ్ కెరీర్‌ను చక్కదిద్దడానికి చిరు మళ్లీ చరణ్ కెరీర్‌లో పూర్తిగా ఇన్‌వాల్వ్ అవ్వడానికి సిద్ధమయ్యాడు. ఆరెంజ్ సమయంలో రాజకీయాలతో బిజీగా ఉన్న కారణంగా చిరంజీవి.. ఆ చిత్ర విషయంలో పూర్తిగా కల్పించుకోలేదు. మళ్లీ ఇక ఆరెంజ్ లాంటి పొరబాట్లు జరగకుండా రామ్‌చరణ్ కెరీర్‌ను పక్కా ప్రణాళికతో ముందుకు నడిపేందుకు చిరంజీవి సర్వం సిద్ధం చేస్తున్నాడని ఫిల్మ్‌నగర్ సమాచారం....

# దాసరికి వెంకీ చిక్కుతాడా?



**బాలకృష్ణకు** 'పరమవీరచక్ర' సినిమాతో పరమవీర ఫ్లాపు ఇచ్చిన దాసరి... తన తదుపరి సినిమా కోసం చాన్నాళ్లుగా ప్రయత్నాల్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. అయితే దాసరిని చూసి టాలీవుడ్‌లో దాదాపు అంతా దూరంగా పారిపోతున్నారు. అందుక్కారణం దాసరి ఈ మధ్య తీసిన భీభత్సమైనఫ్లాపులే. కెరీర్‌లో ఎప్పుడూ హిట్లే ఉండవ్. అప్పుడప్పుడూ ఫ్లాపులూ వస్తుంటాయని సరిపెట్టుకోవడానికి దాసరి ఎవరి మీదో అక్కసుతో సినిమా తీయడం తప్ప, సినిమా మీద ఫ్యాషన్‌తో తియ్యడం లేదు కాబట్టి దాసరి అంటేనే హడలిపోతున్నారు టాలీవుడ్‌లో. ఇక దాసరి తాజాగా పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌తో ఓ సినిమా తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్న సంగతి తెలిసిందే. హిందీలో ఈ చిత్రాన్ని తెరకెక్కిద్దామని తొలుత ప్లాన్ చేసిన దాసరికి, బాలీవుడ్‌లోనూ ఎవరూ ముందుకు రాకపోవడంతో దాన్ని కాస్త అటు ఇటూగా మార్చి డైరెక్ట్‌గా తెలుగులోనే తెరకెక్కించాలనే ఆలోచన వచ్చిందట. ఆలోచన వచ్చిందే తడవు, తన సినిమాలో ప్రధానపాత్ర కోసం అన్వేషణలో పడ్డాడు దాసరి. బాలయ్యను ముంచేశాం.... ఇప్పుడెవరు? అంటూ వెంకటేష్ పేరు మదిలో మెదలడం, వెంకటేష్ ప్రస్తుతానికి ఖాళీగా ఉండడంతో దాసరి ఈ మధ్యనే వెంకటేష్‌ని కలసి, తన కధను విన్పించినట్లు సమాచారం. మరి దాసరికి వెంకీ నుంచి సానుకూల స్పందన వచ్చిందో లేదో వేచి చూడాలి.

# చిరుకు పోటీగా నాగబాబు, పవన్



**మెగాస్టార్** చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి, ఆ తర్వాత ఎలక్షన్స్‌లోనూ తమ్ముడు పవన్‌కళ్యాణ్ ఎంతో కష్టపడి పనిచేశాడు. యువరాజ్యం నేతగా అందర్నీ కలుపుకోవాలని చూశాడు. మరో తమ్ముడు నాగబాబు మాత్రం దూరంగా వుండిపోయాడు. అయితే ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో ఇద్దరు తమ్ముళ్ళకి విసుగెత్తిందట. ప్రజారాజ్యం పార్టీని తీసుకెళ్ళి కాంగ్రెస్‌లో విలీనం చేయడం తమ్ముళ్ళకి మింగుడు పడడంలేదు. అందుకే చిరంజీవికి పోటీగా నాగబాబు, పవన్‌కళ్యాణ్ త్వరలోనే భారతీయ జనతా పార్టీలోగానీ, బహుజన్ సమాజ్‌వాది పార్టీలో గానీ చేరే అవకాశాలు వున్నాయట. మొత్తానికి తమ్ముళ్ళిద్దరూ పొలిటికల్ రీ ఎంట్రీకి సిద్ధమవుతున్నారన్నమాట.

# సెక్సీ పాత్రలో బాల అరుంధతి



**2009లో** సంక్రాంతి కానుకగా విడుదలైన అరుంధతి ఎంత సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఈ సినిమాతోనే అనుష్క జేజెమ్మగా ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగిపోయింది. ఆ తరువాత ఆమె ఎన్ని సినిమాలు చేసినప్పటికీ ఇప్పటికీ అరుంధతినే గొప్ప సినిమాగా చెప్పుకునేంతగా ఆమెకు పేరు తెచ్చిపెట్టింది. అంతేకాదు ఆ సినిమాలో అరుంధతి చిన్నప్పటి క్యారెక్టర్ చేసిన దివ్యకు కూడా మంచి పేరు వచ్చింది. సినిమాలో ఆమె చేసిన పాత్ర నిడివి తక్కువైనప్పటికీ ఉన్న కాస్సేపు అందరికీ గుర్తుండిపోయేలా పెర్‌ఫార్మ్ చేసింది. ఆ సినిమా వల్ల దివ్యకు బాలనటిగా చాలా ఆఫర్లు వచ్చినా వాటిని సున్నితంగా తిరస్కరించింది. ఆమెకు వచ్చిన అవకాశాలన్నింటినీ ఉపయోగించుకొని ఉంటే ఇప్పటికీ 20 సినిమాలు చేసి ఉండేదట. కానీ హీరోయిన్‌గానే మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రావాలన్న ఉద్దేశంతో ఇన్నాళ్లూ వెయిట్ చేసింది. అయితే ఇప్పుడు ఉన్నట్లుండి అకస్మాత్తుగా ఏకంగా హీరోయిన్ పాత్రతో మన ముందుకు వస్తోంది. అదీ అప్పటి ముగ్ధమోహన రూపంతో కాదు... నరాలు జివ్వుమనిపించే సెక్సప్పీల్‌తో. చూశారుగా... ఈ స్టిల్ ఎలా వుందో...?

# గూగుల్ టాప్ - 10 హీరోయిన్లు వీరే

**వెండితెర** టాప్ హీరోయిన్లు ఎవరైనా గానీ, కంప్యూటర్ తెరమీద ఎవరు ఏ స్థానంలో ఉన్నారో తెలుసుకునేందుకు గూగుల్ ఒక సర్వేను చేపట్టింది. ఎక్కువ మంది నెటిజన్లు ఏ హీరోయిన్‌ల కోసం వెతుకుతున్నారో అందులో తేల్చారు. ఆ హీరోయిన్లకు ర్యాంకులు కూడా ఇచ్చారు. దాంతో మీరు ఏకీభవించాలనేం లేదు కానీ తెలుసుకోవాలనే ఆసక్తయితే ఉంటుంది కదా.. 10. కేరళకుట్టి ఆసిన్, 9. రాణిముఖర్జి, 8. విద్యాబాలన్, 7. ప్రియాంక చోప్రా, 6. జెనీలియా, 5. మల్లికా షెరావత్, 4. దీపికా పదుకునే, 3. కరీనా కపూర్, 2. ఐశ్వర్యారాయ్, 1. కత్రినా కైఫ్. నటన పరంగా లభించిన ర్యాంకులు కావు ఇవి. నెటిజన్లు చూడడానికి ఇష్టపడుతున్న హీరోయిన్ల ర్యాంకింగ్ ఇది.



# పండుగాడి 'దూకుడు' ఏమౌతుందో...?



'ఖలేజా' సత్ఫలితాన్ని ఇవ్వకపోవడానికి కారణం – మూడేళ్ల విరామమే అని మహేష్ చెబుతున్నాడు. ఇకపై సినిమాకీ సినిమా మధ్య అంత విరామం ఉండదని స్పష్టం చేశాడు కూడా. అందుకే ఇప్పుడు శరవేగంగా 'దూకుడు' చేస్తున్నాడు. వరుసగా కొత్త సినిమాలకు పచ్చజెండా ఊపుతున్నారు. కెరీర్‌లో వేగం పెంచాడు. వినోదాన్ని పండించడంలో మహేష్ శైలి ప్రత్యేకమైనది. ముక్కుతో గట్టిగా గాలి పీల్చి ఒక చిన్న మాట విసిరితే చాలు.. థియేటర్‌లో చప్పట్లు మార్మోగుతాయి. ఆ విషయంలో మరో ఆకు ఎక్కువగా చదివిన దర్శకుడు శ్రీను వైట్ల. వీలయిన ప్రతిచోటా ప్రేక్షకులను నవ్వించేందుకు ప్రయత్నిస్తుంటాడాయన. వీరిద్దరి కలయికలో రూపొందుతున్న చిత్రం 'దూకుడు'.



మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. అభిమానులైతే సినిమా ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా చాలా వరకూ పూర్తి కావాలి. కానీ డిసెంబరు నుంచి సంక్రాంతి వరకూ టాలీవుడ్‌లో నెలకొన్న సంక్షోభం మూలంగా 'దూకుడు' చిత్రీకరణ ఆలస్యమైంది. ఈ సినిమాని వేగంగా పూర్తి చేయాలని చిత్ర రూపకర్తలు భావిస్తున్నారు. కానీ అది కార్యరూపం దాల్చడం లేదు. మరి సూపర్‌స్టార్‌కు యాడ్స్ మీద ఉన్న 'దూకుడు' సినిమాలపై నిజంగానే ఉంటే ఈ పాటికి సక్సెస్‌ల బాట పట్టేవాడే. కానీ పేరులోనే తప్ప వాస్తవానికి సైలెంట్‌గా చేసుకుపోతున్న 'దూకుడు' కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. మరి వీళ్ల కోరికను మహేష్ ఎప్పటికి తీరుస్తాడో?






దైవమ్ మనుష్య రూపేణా – 'ఖలేజా' సినిమాతో మహేష్‌బాబు చెప్పాలనుకొన్న మాట ఇది. ఆయన చెప్పిన మాట ఎంతమందికి బుర్రలకు ఎక్కిందో ఏమో కానీ.. మహేష్ అభిమానులు మాత్రం ఎప్పుడూ చెప్పేమాట ఒకటుంది. అదే 'అందం మహేష్ రూపేణా..' అని, వయసు పెరిగేకొద్దీ అందం తగ్గుతుందంటారు. ఆ మాటలో నిజం ఉంది. అయితే అది అందరికీ వర్తించదు. కొందరికి వయసుతోపాటు అందం కూడా పెరుగుతుంది. కాదు కాదు రెట్టింపవుతుంది. అందుకు ఉదాహరణ మహేష్‌బాబు. 'అతిథి' తర్వాత ఆయన్ను తెరపై చూసుకొనేందుకు సుమారు మూడేళ్లు పట్టింది. అభిమానులు తెగ ఆత్రుతగా ఎదురుచూశారు. ఏళ్ల తరబడి ఎదురు చూసిన ప్రేక్షకులకు 'ఖలేజా' ఆనందాన్ని ఇవ్వలేదు. కానీ అందరినోటి నుంచీ ఓ మాట మాత్రం స్పష్టంగా వినిపించింది. 'సినిమా మాటెలా ఉన్నా.. మహేష్‌బాబు మాత్రం భలే అందంగా ఉన్నాడ్రా..' అన్నారు. ఆ సినిమాకి అదొక్కటే ప్లస్ పాయింట్.

## తరుణ్ పంట పండినట్టే...

హీరో తరుణ్ సినిమా ఐదొందల యాభై ప్రింట్లతో విడుదలవడం ఎప్పుడైనా జరిగిందా? ముందు ముందు జరగబోతోందీ. అదీ 'యుద్ధం' సినిమాతో. ఈ సినిమాలో శ్రీహరి మరో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. అదీ అసలు మేటర్. శ్రీహరి సినిమా కాబట్టి, ఆ మాత్రం వుండాలి కదా.. అనుకుంటున్నారా ? ఎంత శ్రీహరి అయితే మాత్రం, ఐదొందల యాభై ప్రింట్లు అంటే ఆషామాషీ వ్యవహర మేమీ కాదు కదా. అయినాసరే, నిర్మాత నట్టికుమార్ కాబట్టి ఆ సాహసం చేస్తున్నాడు. కాసులెక్కడినుంచి వస్తున్నాయోగానీ ఈ మధ్య నట్టికుమార్ సినిమాలు తీయడంలో ఓ రేంజ్‌లో దూసుకుపోతున్నాడు. ఒక్కటీ కమర్షియల్‌గా అతనికి లాభాలు తెచ్చే సినిమా లేకపోయినా, నట్టికుమార్ సినిమాల ప్రభావం మాత్రం ఆగకపోవడం ఇండస్ట్రీ వర్గాల్ని విస్మయానికి గురిచేస్తోంది. జగపతిబాబుతో 'చట్టం', 'బ్లాక్‌మనీ' సినిమాలు నిర్మిస్తోన్న నటికుమార్, తరుణ్ – శ్రీహరిలను కలిపి 'యుద్ధం' చేస్తున్నాడు. ఏడాదికి పది సినిమాలు తీయడమే లక్ష్యమని నట్టికుమార్ చెబుతోంటే, ఆ మధ్యన సి. కళ్యాణ్ కూడ ఇలానే నిత్యం వార్తల్లో నానిన విషయాన్ని టాలీవుడ్ జనం ప్రస్తావిస్తున్నారు. నట్టికుమార్ వ్యవహారమెలా వున్నా, అసలే సినిమాల్లేక గోళ్ళు గిల్లుకుంటున్న తరుణంలో, తరుణ్‌కి ఇది నిజంగా బంపర్ ఆఫరే. ఐదొందల యాభై ప్రింట్లతో విడుదల కానున్న 'యుద్ధం' గనుక హిట్టయితే, తరుణ్ పంట పండినట్టే. తేడాలొస్తే, ఇప్పుడున్న పరిస్థితికన్నా తరుణ్‌కి భిన్నంగా ఏమీ వుండబోదు.



## పూనమ్ వెలిగేదెప్పుడో?

హీరోయిన్‌గా సరైన అవకాశాలు లేని పూనమ్ కౌర్ ఈ మధ్య ఓ ఫోటో షూ... తెగ ఎక్స్‌పోజ్ చేస్తూ ఫోజులిచ్చింది. అందరూ ఫోటోలు చూసి ఎంజాయ్ చేశారు. కానీ, ఆమెకు మాత్రం చెల్లెలు క్యారెక్టర్సే వస్తున్నాయి. ఈ మధ్య వచ్చిన నాగవ... వెంకటేష్ చెల్లెలుగా నటించింది. మరో విశేషమేమిటంటే తెలుగులో హిట్ అయిన గోపీచంద్ 'శౌర్యం'ని తమిళ్‌లో విశాల్ హీరోగా ప్రభుదేవా దర్శకత్వంలో రీమేక్ చేస్తున్నారు. ఆ సినిమాలో పూనమ్‌కి ఛాన్స్ వచ్చింది. తెలుగులో గోపీచంద్ సిస్టర్‌గా చేసిన పూనమ్‌కి తమిళంలోనూ అదే క్యారెక్టర్ రావడంతో డిజప్పాయింట్ అయిపోయింది. బాల డైరెక్షన్‌లో అవన్ ఇవన్ చేస్తున్న విశాల్ ఆ సినిమా తర్వాత ప్రభుదేవా దర్శకత్వంలో ఈ తెలుగు రీమేక్ చెయ్యబోతున్నాడు.



ప్రభుదేవా డైరెక్షన్‌లో సినిమా అని ఎగిరిగంతేసిన పూనమ్ సోలో హీరోయిన్‌గా చెయ్యబోతున్నాననుకుంది. ఇక్కడ గోపీచంద్ సిస్టర్, అక్కడ విశాల్ సిస్టర్ అదే తేడా. సోలో హీరోయిన్‌గా వెలిగిపోవాలని కలలు కంటున్న పూనమ్ కౌర్‌కి ఆ ఆశ ఎప్పటికి తీరేను.. ఎప్పటికి సోలో హీరోయిన్ అయ్యేనో?

# చంద్రమోహన్‌గా మారిన వరుణ్



**ఇప్పుడు** క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా స్థిరపడిన చంద్రమోహన్ ఒకప్పుడు హీరోయిన్లకు మంచి క్రేజీ హీరో. అదెలాగంటే ఏ కొత్త హీరోయిన్ అయినా చంద్రమోహన్‌తో ఫస్ట్ మూవీ చేస్తే ఆమె కెరీర్‌కి తిరుగే ఉండదని అప్పట్లో హీరోయిన్లకు ఒక సెంటిమెంట్ ఉండేది. శ్రీదేవి మొదలుకుని చాలామంది హీరోయిన్లు తమ మొదటి సినిమా చంద్రమోహన్‌తోనే చేసి ఆ తర్వాత హీరోయిన్లుగా మంచి పేరు తెచ్చుకున్నారు. తమ కెరీర్ బాగుండాలంటే చంద్రమోహన్‌తో ఒక్క సినిమా అయినా హీరోయిన్‌గా చెయ్యాలని అవకాశాలు తగ్గిన హీరోయిన్లు అనుకునేవారు. ఇప్పుడు అదే కోవలో హీరో వరుణ్‌సందేశ్‌ని తమ లక్కీ హీరో అని చాలామంది హీరోయిన్లు భావిస్తున్నారు. ఇప్పటి వరకు అతను ఎనిమిది సినిమాలు చేశాడు. అందులో తమన్నా, నేహాశర్మ తప్ప మిగతా ఆరుగురూ కొత్త హీరోయిన్లే. ఒక సినిమాలో చేసిన హీరోయిన్‌తో రెండో సినిమా చెయ్యలేదు. వరుణ్‌తో నటించిన శ్వేతబసు ప్రసాద్, విమలారామన్, నిషా అగర్వాల్‌లకు హీరోయిన్లుగా అవకాశాలు బాగానే వస్తుండడంతో ఈ సెంటిమెంట్ మరింత బలపడింది. అయితే వరుణ్ నేటి తరం హీరోయిన్ల పాలిట చంద్రమోహన్ అన్నమాట.

# స్వాతికి బ్రేక్ ఇచ్చేదెవరో?

**'ఆడవారి** మాటలకు అర్థాలే వేరులే' సినిమాలో హీరోయిన్ చెల్లెలి పాత్రలో రాణించినప్పుడు స్వాతికి అలాంటి ఆఫర్స్ చాలా వచ్చాయి. అయితే హీరోయిన్ కావాలనే కోరికతో వాటిని వదిలేసుకుంది. 'అష్టా చెమ్మా' తర్వాత కొందరు స్వాతిని అప్రోచ్ కాగా, పెద్ద హీరోయిన్ అయిపోయాననే భ్రమలో వాటిని కాదనుకుంది. ఇక జల్సాలో ఇలియానాకి డబ్బింగ్ చెప్తే అది నచ్చి ఆ అవకాశమిచ్చిన వారికీ స్వాతి సారీ చెప్పింది. ఇప్పుడు చేతిలో సినిమాలు లేక, చేయడానికి ఏ పనీ లేక ఖాళీగా కూర్చుంది. 'మిరపకాయ్'లో బ్లింక్ అండ్ మిస్ రోల్ చేసినా, 'గోల్కొండ హైస్కూల్' లో ప్రాధాన్యత లేని కథానాయికగా నటించినా, 'అప్పల్రాజు'లో తిక్కలమ్మాయిగా కనిపించినా.... స్వాతికి ఏ ప్రయోజనం చేకూరలేదు. గత ఏడాది మొత్తం ఈ సినిమాలపై ఆశలు పెట్టుకుని గడిపిన స్వాతికి ఈ ఏడాది తొలి రెండు నెలలు గడిచే సరికే విషయం బోధపడిపోయింది. అందుకే ఇప్పుడెవరైనా తనకి బ్రేకిస్తారా అంటూ ఆశగా చూస్తోంది. సింగిల్ డైమెన్షన్ హీరోయిన్‌గా పేరుపడ్డ స్వాతి ఎప్పటికి మళ్లీ పట్టాలెక్కి పట్టుమని పది సినిమాలు చేస్తుందో పాపం.



# ఎన్టీఆర్‌ను వదల బొమ్మాళీ... వదల....



**హీరో** ఎన్టీఆర్‌ని ఉద్దేశించి వదల బొమ్మాళీ... అంటున్నాడు దర్శకుడు మెహెర్ రమేష్. కంత్రి సినిమాతో మొదలైన ఎన్టీఆర్ మెహెర్ రమేష్ కాంబినేషన్, 'శక్తి' సినిమాతో రిపీట్ అయిన సంగతి తెల్సిందే. 'శక్తి' సినిమా టైమ్‌లో ఎన్టీఆర్‌తో ర్యాపో మరింత పెరిగిందంటున్న మెహెర్ రమేష్... ఎన్టీఆర్‌లో గొప్ప నటుడున్నాడనీ, ఎన్టీఆర్ నట విశ్వరూపం 'శక్తి'లో అంతా చూసారని చెబుతున్నాడు. ఎన్టీఆర్‌తో మళ్లీ ఖచ్చితంగా ఇంకో ప్రాజెక్ట్ చేస్తాననీ, ఆ వివరాలు త్వరలోనే వెల్లడవుతాయనీ అంటున్నాడు మెహెర్. ఎలాంటి సన్నివేశాలైనా అలవోకగా చేసేయడంలో ఎన్టీఆర్ తర్వాతే ఎవరైనా అని అంటోన్న మెహెర్ రమేష్... 'శక్తి' సినిమా కోసం ఎన్టీఆర్ చేసిన కొన్ని ఫీట్లు ప్రేక్షకుల్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేసాయని అంటున్నాడు. నిర్మాత అశ్వనీదత్ ఖర్చుకు ఎక్కడా వెనకాడలేదనీ, నిర్మాత పెట్టిన ప్రతిపైసా సినిమా తెరపై కన్పించేలా చేయగలిగాననీ, ఆ విషయం సినిమా చూసిన ప్రేక్షకులు చెబుతున్నారని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ఇదిలా ఉంటే మెహెర్‌తో ఇంకోసారి వర్క్ చేయడానికి ఉత్సాహపడుతున్న ఎన్టీఆర్... ఈ ఏడాది చివర్లోనే ఆ ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశముంది. అసలే 'శక్తి' దెబ్బకు నిర్మాత డెంగ్యూ ఫీవర్ వచ్చినట్లు వణికిపోతుంటే... ఈ రమేష్ ఇలా చెబుతున్నాడేంటి అనిపిస్తోంది కదూ.... అది అంతే.... మెహెర్ స్టయిలే వేరు. చివరకు ఎటూ తనతో సినిమా తీసే నిర్మాతే దొరకడని తెలుసు. కానీ ఇలాంటి స్టేట్‌మెంట్లు మాత్రం ఇస్తూనే ఉంటాడు.



# మారో ఈమారైనా...

**నితిన్** హీరోగా చాన్నాళ్ళ క్రితం తెరకెక్కిన సినిమా ఒకటి ఇన్నాళ్లుగా బూజు పట్టిపోయి, అటకెక్కేసి ఉంది. దాన్ని ఆ మధ్య ఓసారి బూజులు దులిపే ప్రయత్నం చేసినా, మళ్లీ అటకెక్కేసి బూజు పట్టేసింది. ఇదిగో, మళ్లీ ఇప్పుడు ఆ బూజు దులిపి ఏప్రిల్‌లో సినిమా విడుదల చేస్తామంటున్నారు చిత్ర నిర్మాతలు. మీరాచోప్రా (బంగారం ఫేం) హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం అటకెక్కిపోవడానికి నితిన్‌కి మార్కెట్ వాల్యూ లేకపోవడం ఓ కారణమైతే, అప్పట్లో నిర్మాతని హీరోయిన్ మీరాచోప్రా కాల్చుకు తినడం ఇంకో కారణమని చెబుతుంటారు టాలీవుడ్‌లో. ఎలాగైతేనేం, ఈసారి ఖచ్చితంగా 'మారో' సినిమాని విడుదల చేసేందుకు నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. నితిన్ మాత్రం ఈ సినిమాని లైట్ తీసుకున్నట్టే కన్పిస్తోంది. అందుకే ఎక్కడా 'మారో' సినిమా గురించి మాట్లాడ్డం లేదు నితిన్. ఇక ఈసారైనా సినిమాని రిలీజ్ చేస్తారా? మరోమారు 'మారో' సినిమాని అటకెక్కించేస్తారా? వేచి చూడాల్సిందే. అయినా ఎన్నో ఏళ్ళ క్రితం తీసిన సినిమాను ఇప్పుడు విడుదల చేసినా అది బాక్సాఫీస్ దగ్గర ఢమాల్ మంటుందే తప్ప హిట్టయ్యే ఛాన్స్ లేదని తెల్సి కూడా ఈ సినిమా విడుదలకు ఇంత తాపత్రయం ఎందుకో మరి?



# మహేష్‌కు అనుష్క ఏం చూపించిందో....

**'ఖలేజా'** ఆశించిన విజయం సాధించి ఉండకపోవచ్చు గాక. ఆ సినిమాలో అనుష్క మాత్రం తనను సరిగ్గా సూటయ్యిందని అంటున్నాడు హీరో మహేష్‌బాబు. అనుష్క ప్రొఫెషనల్ యాక్ట్రెస్ అంటూ కితాబులిచ్చేసిన మహేష్.. తనతో పనిచేసిన హీరోయిన్లందరి కన్నా ఎక్కువ మార్కులు అనుష్కకే పడ్తాయని అన్నాడు ఈ మధ్యనే ఓ సందర్భంలో. మహేష్ ఇలా అనుష్క మీద అభిమానం కురిపించేస్తోంటే... 'ఖలేజా' దెబ్బకి మహేష్ అభిమానులు మాత్రం 'ఆ ఐరన్‌లెగ్ మాటెత్తొద్దు మహేష్' అంటూ లబోదిబోమంటున్నారు. అయితే సినిమాలో అనుష్కది ఐరన్‌లెగ్ పాత్రే అయినా, ఆ సినిమాకి ఆమె గ్లామర్ ప్రధాన ఆకర్షణ అనీ, ఆమెతో వర్క్ ఎక్స్‌పీరియన్స్ మర్చిపోలేనని మహేష్ చెప్పుకొచ్చాడు. అయ్యా మహేషూ... నీ పక్కన అనుష్క అక్కగానో, వదినగానో సెట్టవుతుంది తప్ప, నీ క్యూట్ ఫేస్ ముందు... ఆమె ముదురు ఫేస్ అస్సలు సూటవదయ్యా... అంటూ టాలీవుడ్ జనం మహేష్ గురించి కామెంట్లేసుకుంటున్నారు. ఇదీ సంగతి.



# బన్నీ స్పీడైపోతాడా?

'బద్రినాథ్' సినిమా కోసం ఎక్కువ టైమ్ తీసుకోక తప్పలేదు.. ఆ చిత్ర కథాంశం అలాంటిదని అంటున్నాడు బన్నీ.. ఒకింటివాడయ్యాక ఇటీవలే తొలి పుట్టినరోజు జరుపుకున్న బన్నీ, 'బద్రినాథ్' హిట్‌తో వైవాహిక జీవితంలో ఎంటరయ్యాక సినిమా పరంగా ఘనమైన ఆరంభం లభిస్తుందనే ధీమాతో వున్నాడు. "హిట్టూ ఫ్లాపూ కెరీర్‌లో సహజమైనే.. ఫ్లాపుల గురించి ఆలోచించడం.. హిట్టు గురించి ఉప్పొంగిపోవడం నాకు పెద్దగా ఇష్టం వుండదు.. సక్సెస్ కోసం ప్రయత్నించాలనే తపన తప్ప.." అంటోన్న బన్నీ, ఇకపై చాలా స్పీడుగా సినిమాలు చేస్తానని చెప్పుకొస్తున్నాడు. ఏడాదికి మూడు రిలీజులు ఖచ్చితంగా వుండేలా ప్లాన్ చేసుకుంటాననీ, కమర్షియల్ సినిమాలు చేస్తూనే వెరైటీ సినిమాలకు ప్రాధాన్యతనిస్తాననీ, 'వేదం'లాంటి సినిమాల్లో అవకావమొస్తే ఏ హీరోతో అయినా కలిసి నటించడానికి తాను రెడీ.. అని ప్రకటించేశాడు. చరణ్‌తో త్వరలోనే నటించే అవకాశాలున్నాయనీ, సబ్జెక్ట్ కోసం అన్వేషిస్తున్నామని బన్నీ చెబుతున్నాడు. తెలుగు తెరపై సరికొత్త ప్రయోగమని అనను గానీ, చూసిన ప్రేక్షకులు కొత్తగా వుందని ఖచ్చితంగా అనుకుంటారనీ, 'బద్రినాథ్' కోసం కష్టమైనా కొన్ని యుద్ధవిద్యలు నేర్చుకున్నానంటున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాతో టాలీవుడ్‌లో దూసుకుపోతానంటున్న బన్నీ.... ముందుకే వెళ్తాడో.... వెనక్కే పోతాడో చూద్దాం....



## ఆ నగ్న చిత్రానికి క్రేజ్....

'టైటానిక్' సినిమా స్మృతిపథంలోకి రాగానే ఓ అమర ప్రేమగాథ కళ్లముందు మెదులుతుంది. దాంతో పాటు ఓ ఛాయాచిత్రం కూడా. టైటానిక్‌లో కథానాయకుడు... నాయిక కేట్ విన్స్‌లెట్ నగ్నంగా ఉన్నప్పుడు ఓ బొమ్మను చిత్రీకరిస్తాడు. కేట్ ఒంటి మీద నూలు పోగు కూడా ఉండదు. మెడలో ఓ వజ్రాల హారం తప్ప! ఈ అరుదైన చిత్రాన్ని ఇప్పుడు వేలానికి ఉంచారు. నిజానికి ఈ చిత్రాన్ని 'టైటానిక్' దర్శకుడు జేమ్స్ కామెరాన్ చిత్రీకరించారు. ఈ నగ్న చిత్రం దక్కించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు సిద్ధమయ్యారు.



# ప్రియమణి ముందు ఎవరైనా బలాదూరే...

తెలుగు చిత్ర పరిశ్రమలో బిజీగా ఉన్న హీరోయిన్లలో ప్రియమణి స్థాయికి పోటీపడి అందాల ప్రదర్శన చేయగల హీరోయిన్లు చాలా తక్కువే అనాలి. ఛార్మీ తప్ప ప్రియమణికి పోటీ ఇవ్వగల హీరోయిన్ టాప్ 10 లిస్ట్‌లో అయితే లేనేలేరు. ఒకప్పుడు శ్రియ రెచ్చిపోయి ఎక్స్‌పోజింగ్ చేసేది కానీ ఇప్పుడామెకి అవకాశాల్లేవు. ఇంతకీ మేటరేంటంటే... ప్రియమణి ఎక్స్‌పోజింగ్ పవర్ ఏమిటన్నది 'రాజ్' చిత్రానికి వచ్చిన ఓపెనింగ్ తెలియజేసింది. మార్నింగ్ షో డల్‌గానే ఉన్నా, ఫస్ట్‌డే ఫస్ట్ షో, సెకండ్‌షోకి మంచి కలెక్షన్లు వచ్చాయి. అది కేవలం ప్రియమణి ఫ్యాక్టర్ వల్లేనని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సుమంత్ గత చిత్రం 'గోల్కొండ హైస్కూల్' బాగుందని ఎన్ని కాంప్లిమెంట్స్ వచ్చినా కానీ అది అసలు బాక్సాఫీస్ వద్ద పుంజుకోకుండానే వెళ్లిపోయింది. కాబట్టి సుమంత్ స్టామినా ఏంటనేది ఆ సినిమాతో తేలిపోయింది. కానీ 'రాజ్' కలెక్షన్స్ మాత్రం ఫస్ట్ డే అదరగొట్టేశాయి. ప్రియమణి స్కిన్‌షోని పోస్టర్స్‌లో హైలైట్ చేయడం, ప్రోమోస్ కూడా హాట్‌గా ఉండడం రాజ్‌కి భలే కలిసొచ్చింది. మొత్తానికి ప్రియమణి పవరేంటో ఈ సినిమాతో అర్థమైంది.

## తీన్‌మార్‌లోది నిజ జీవితంలో పవన్‌పాత్రేనా?

**పవన్ హీరోగా నటించిన 'తీన్‌మార్' సినిమాలో అర్జున్ పాల్వాయిగా, మైఖేల్ వేలాయుధంగా రెండు పాత్రలు చేశాడు. ఈ రెండు పాత్రల్లో మైఖేల్ వేలాయుధం ప్రేమ, పెళ్లిని పెద్దగా ఇష్టపడడు. పవన్ కళ్యాణ్ నిజ జీవితానికి ఈ పాత్ర దగ్గరగా ఉందని పరిశీలకులు అంటున్నారు. ఎందుకంటే... మొదటి భార్య నుంచి విడాకులు తీసుకున్నాడు. రేణూ దేశాయ్‌తో కొన్నాళ్లు సహజీవనం చేసి.. ఆ తర్వాత రాజకీయంగా రభస జరిగాక పెళ్లి చేసుకున్నాడు. అయితే ఈ మధ్య రేణూ విడిగా ఉంటోందట. సో.. ఇదంతా చూస్తుంటే... పవన్ రియల్ లైఫ్‌లో మైఖేల్ వేలాయుధం అని చెప్పొచ్చు.**



## హరికృష్ణ మళ్లీ ముఖానికి రంగేసుకుంటున్నాడోచ్!

తెలుగుదేశం పార్టీలో చంద్రబాబుకీ హరికృష్ణకీ మధ్య కోల్డ్ వార్ ఏ స్థాయిలో జరుగుతోందో నిత్యం మీడియాలో చూస్తూనే వున్నాం. కృష్ణాజిల్లా వివాదం తెరపైకి కన్పిస్తున్నా, తెరవెనుక పోరాటం మాత్రం చంద్రబాబు – హరికృష్ణల మధ్యే. బాబుకీ హరికృష్ణకీ వైరం ఈనాటిది కాదు. స్వర్గీయ ఎన్టీఆర్ చనిపోయినప్పుడే బావ చంద్రబాబుపై నానా ఆరోపణలూ చేసిన హరికృష్ణ, విధిలేని పరిస్థితుల్లో బావతో కాంప్రమైజ్ అయిపోయారు. మళ్లీ ఇప్పుడు టీడీపీలో లుకలుకలు బయల్దేరడంతో, తన తండ్రి వారసత్వాన్ని అందుకు నేందుకు హరికృష్ణ విశ్వప్రయత్నాలే చేస్తున్నారు. ఇదిలా వుంటే, పార్టీలో తిరుగుబాటు బావుటా ఎగురవేసిన విజయవాడ అర్బన్ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వంశీ, ఓ సినిమా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాడట టీడీపీలో లుకలుకల నేపథ్యంలో. జూనియర్ ఎన్టీఆర్‌తో 'అదుర్స్' సినిమాని వల్లభనేని వంశీ గతంలో నిర్మించిన సంగతి తెల్సిందే. ఆ అనుభవంతోనే హరికృష్ణ ప్రధాన పాత్రలో ఓ పొలిటికల్ సినిమాని తెరకెక్కించబోతోన్న వంశీ, ఈ సినిమాతో చంద్రబాబుకి ఝలక్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా, ఇదంతా హరికృష్ణ ప్రోద్బలంతోనే జరుగుతోందనీ, బావకి షాకిచ్చేందుకు హరికృష్ణ చాన్నాళ్ల తర్వాత మళ్లీ మొహానికి రంగేసుకోనున్నారనీ ప్రచారం జరుగుతోంది సినీ, రాజకీయ వర్గాల్లో. ఈ వార్తల్లో నిజానిజాలెంతో తెలియాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే.



# మగధీరకు దెబ్బేసిన శక్తి

గత రెండేళ్లుగా 'మగధీర' చిత్రాన్ని తమిళంలో విడుదల చేయాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు. డబ్బింగ్ కార్యక్రమాలన్నీ ముగించుకున్న ఈ చిత్రానికి.. రజనీకాంత్ నటించగా ఘన విజయం సాధించిన 'మావీరన్' అనే పేరు సైతం పెట్టారు. అంతేకాదు, మలయాళంలోనూ 'ధీర' పేరుతో విడుదల చేసేందుకు సన్నాహాలు చేసారు. అయితే, ఎన్టీఆర్ నటించిన 'శక్తి' చిత్రాన్ని 'ఓంశక్తి' పేరుతో తమిళంలో అనువదించి విడుదల చేయడం 'మగధీర' పాలిట శాపంగా మారింది. 'ఓంశక్తి'ని మలయాళంలో కూడా విడుదల చేసారు. 'మగధీర'తో పోల్చితే, 'శక్తి'లో తమిళ ప్రేక్షకులకు సుపరిచితులైన ప్రభు, మంజుభార్గవి, నాజర్, యస్.పి. బాలసుబ్రహ్మణ్యం వంటివారు చాలామందున్నారు. తెలుగులోనే తిరుగులేని పరాజయం మూటగట్టుకున్న 'శక్తి' తమిళంలో ఏ రేంజ్‌లో రిజెక్ట్ చేయబడిందో ఊహించుకోవడం కూడా కష్టమే. 'ఓంశక్తి' దెబ్బకు 'మావీరన్'ను తమిళ జనం పట్టించుకోరేమోననే భయంతో ఈ చిత్రాన్ని మరికొన్ని నెలలు వాయిదా వేసే అవకాశం ఉంది. ఇప్పటికీ ఎలాగూ రెండు సంవత్సరాలు ఆలస్యం అయ్యింది. మరో రెండు మూడు నెలలు లేటయితే నష్టమేముంటుంది?

# బాలకృష్ణ నాగార్జునల సినిమా వస్తుందా?

నందమూరి, అక్కినేని వారసులని ఒక్కటి చేసి సినిమా తీయాలని ఇప్పటికి ఎంతోమంది ప్రయత్నించారు. కలిసి నటించడానికి తమకి ఎలాంటి అభ్యంతరం లేదని బాలకృష్ణ, నాగార్జున ప్రకటించినా కానీ వారిద్దరినీ మెప్పించే కథతో ఇంతవరకు ఎవరూ వారిని అప్రోచ్ కాలేకపోయారు. దాంతో ఈ అపూర్వ కలయిక ఇన్నాళ్లూ కలగానే మిగిలిపోయింది. అయితే తాజా సమాచారాన్ని బట్టి ఈ కలయిక త్వరలో నిజం కానుందని తెలుస్తోంది. మలయాళ సినిమా 'క్రిస్టియన్ బ్రదర్స్' రైట్స్ సొంతం చేసుకున్న నిర్మాత బెల్లంకొండ సురేష్ ఆ సినిమా చేయమంటూ బాలకృష్ణ, నాగార్జునలని సంప్రదించాడట. నాగార్జున చేస్తానంటే చేయడానికి తనకేం అభ్యంతరం లేదని బాలకృష్ణ చెప్పాడట. దాంతో నాగార్జునని కలిసిన బెల్లం కొండకి అతని నుంచి కూడా సానుకూల స్పందన లభించిందట. అన్నీ కలిసొస్తే ఈ కలయిక త్వరలోనే నిజం కానుందని స్పష్టమవుతోంది.





# చరణ్ కోలుకున్నట్టేనా?

'మగధీర' సినిమాతో టాలీవుడ్ మగధీరుడన్పించుకున్నా, 'ఆరెంజ్' దెబ్బకి విలవిల్లాడిపోయాడు చరణ్. మూడో సినిమాకే ఇంతలా కుదేలైపోతే, ఇక తండ్రి నటించిన నూట యాభై సినిమాల్లో మూడోవంతు సినిమాలైనా చేయగలడా.? అనే అనుమానాలు కలుగుతున్నాయి అందరిలో. ఆ అనుమానాల సంగతి పక్కనపెడితే, ఒకప్పుడు తండ్రిని మించిన తనయుడన్న కితాబులందుకున్న చరణ్‌కి ఇప్పుడు తండ్రికి తగ్గ తనయుడన్పించు కోవడం కష్టసాధ్యంగా మారింది. 'మెరుపు' సినిమా ప్రారంభోత్సవం జరిగినా, ఆ సినిమా కోసం కొన్ని సన్నివేశాల చిత్రీకరణ జరిగినా ఆ ప్రాజెక్ట్ అటకెక్కిపోయిన సంగతి తెల్సిందే. ప్రస్తుతం 'రచ్చ' టైటిల్‌తో చరణ్ ఓ సినిమా చేయనున్నాడంటూ ప్రచారం జరుగుతోంది టాలీవుడ్‌లో. సంపత్ నంది ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నాడనీ త్వరలో ఈ సినిమా సెట్స్‌పైకి రానుందనీ సమాచారం.

# అడ్రస్ గల్లంతైన మెహర్



**మొన్నమొన్నటివరకు** అతను తీసుకుంటానంటే అడ్వాన్సుగా కోటి రూపాయలైనా ఇవ్వడానికి తిరిగినవాళ్లంతా.. ఇప్పుడు ఇవ్వకపోవడం మంచిదయ్యిందని తమ అదృష్టానికి మురిసిపోతున్నారు. అడ్వాన్సులిచ్చిన ఒకరిద్దరు నిర్మాతలు ఏంచేయాలా అని తర్జనభర్జనలు పడుతున్నారు. పెద్ద హీరోలు ఇప్పుడు అతనికి డేట్స్ ఇస్తారా అని అనుమానపడుతున్నారు. 'శక్తి' సినిమాకు ఓ హీరోగా ఎన్టీఆర్ బాగానే న్యాయం చేసాడంటున్నారు. ఇలియానా కూడా తన శక్తి కొలదీ బాగానే చూపించిందంటున్నారు. నిర్మాత అశ్వినీదత్ కూడా చెప్పినంత కాకపోయినా.. ఆయన కూడా తన శక్తికి మించే ఖర్చు పెట్టాడని అంటున్నారు. ఇక ఎటొచ్చీ... మెహర్ రమేష్ దర్శకుడిగా ఈ సినిమాకు పూర్తి న్యాయం చేయలేకపోయాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న చిన్న లోపాలు కూడా సరిదిద్దుకోకుండా.. ఇంత భారీ బడ్జెట్ సినిమాను అతను ఎలా తీసాడంటూ ఏకి పారేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో దర్శకుడిగా మెహర్‌రమేష్ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతోంది. బాలకృష్ణతో ఒక సినిమా, మహేష్‌బాబుతో ఒక సినిమా అంటూ మొన్నటి వరకు వెలువడిన ప్రకటనలు కార్యరూపం దాల్చడం కష్టమే అంటున్నారు!

# సంప్రదాయంగా సిగ్గొదిలేసింది



**ఫొటోలో** వున్నదెవరో ప్రత్యేకంగా పరిచయం చెయ్యాల్సిన పనిలేదు కదా. అదేంటీ వెరైటీగా నెత్తిన బొట్టు పెట్టుకుని సంప్రదాయంగా కన్పిస్తోందే.. అని ఆశ్చర్యపోతున్నారా? సెక్స్‌బాంబ్ మల్లికా షెరావత్‌ని చూసి. కాస్త కిందకు దిగితే, ఆమె బొట్టు ఎందుకు పెట్టిందో అర్థమవు తుంది. పైన పద్ధతిగా కన్పించినా, కింద సిగ్గొదిలేసింది. అనాచ్ఛాదిత ఎద భాగానికి ఓ బంగారు ఆభరణాన్ని మాత్రమే అడ్డుగా పెట్టి ఫొటోలకు పోజులిచ్చేసింది మల్లికా షెరావత్. అఫ్‌కోర్స్ ఇలాంటి సిగ్గొదిలేసిన పోజులు మల్లికా షెరావత్ చాలానే ఇచ్చినా, వాటన్నిటికీ ఈ ఫొటో చాలా భిన్నమైనదనీ, తనకెంతో నచ్చిందనీ మల్లిక చెబుతుండడమే అసలు విశేషం.




నిర్మాత - ఏక్తాకపూర్

# బూతు సినిమాల స్పెషలిస్ట్‌గా మహిళా నిర్మాత

**బుల్లితెరపై** నిర్మాతగా ఓ వెలుగు వెలుగుతోన్న ఏక్తాకపూర్, వెండితెరపైనా అడపా దడపా తన సత్తా చాటుకుంటూనే వుంది. తమ్ముడు తుషార్‌కపూర్‌ని హీరోగా పెట్టి పలు సినిమాలు నిర్మించిన ఏక్తా కపూర్, 'రాగిణి ఎంఎంఎస్' సినిమాతో బూతు సినిమాల స్పెషలిస్ట్‌గా ముద్ర వేయించుకుంటానంటోంది నిస్సిగ్గుగా. కావాల్సినంత ఎక్స్‌పోజింగ్.. బోల్డంత రొమాన్స్.. ఈ సినిమాలో వుంటుందంటూ 'రాగిణి ఎంఎంఎస్' సినిమా పబ్లిసిటీ అదరగొట్టేస్తోంది ఏక్తాకపూర్. సినిమాల్లో యాక్షన్, థ్రిల్లర్, కామెడీ, ఫ్యామిలీ డ్రామా.. ఇలా వేరే వేరే జోనర్‌లు వున్నట్టే, రొమాన్స్ కూడా ఓ జోనర్ అనీ, ఆ జోనర్‌లో ఇకపై రెగ్యులర్‌గా సినిమాలు తీయాలను కుంటున్నానీ ఏక్తాకపూర్ ప్రకటించింది. వల్గర్‌గా వుంటే ఎలాగూ సెన్సార్ బోర్డ్ అడ్డగిస్తుంది కాబట్టి, సెన్సార్ పరిధులకు లోబడి సినిమాలు తీస్తానని, హాలీవుడ్‌లోనూ సినిమాలు నిర్మించేందుకు సమాయతమవుతున్నానని చెబుతోంది ఏక్తా కపూర్. అన్నట్టు, సినిమా బడ్జెట్‌కి రెండింతలు పబ్లిసిటీ ఖర్చు పెట్టాలన్నదే తన బిజినెస్ వ్యూహమనీ, ఆ వ్యూహంతోనే 'రాగిణి ఎంఎంఎస్' సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తానని ఏక్తా కపూర్ వెల్లడించింది. 'రాగిణి ఎంఎంఎస్' సినిమాకి కోటిన్నర ఖర్చయితే, రెండున్నర కోట్ల రూపాయల్ని సినిమా పబ్లిసిటీ కోసం ఏక్తాకపూర్ ఖర్చు చేయనుంది. పేరుకి రొమాన్స్.. సినిమాలోకెళ్తే మాత్రం బూతు.. ఇదే కదా 'సీ-గ్రేడ్' సెక్స్ సినిమాల వెనుక అసలు కోణం. మరి, ఏక్తాకపూర్‌కు బూతు సినిమాల స్పెషలిస్ట్‌గా ముద్రపడ్తుందా? 'రాగిణి ఎంఎంఎస్'తో ఎలాంటి ముద్ర వేయించుకుంటుందో చూద్దాం.

# పూరీ 'డప్పులు' వింటారా?



**డైరెక్షన్** మర్చిపోయాడనే విమర్శలు ఎదుర్కొంటోన్న పూరి జగన్నాథ్, ప్రస్తుతం తెలుగులో 'నేను నా రాక్షసి', హిందీలో 'బుడ్డా' సినిమాల్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెల్సిందే. ఈ సినిమాలతో పూరి కెరీర్ మళ్ళీ గాడిన పడ్తుందా? లేదా? అనే విషయమై టాలీవుడ్‌లో రకరకాల ఊహాగానాలు విన్పిస్తున్నాయి. ఎవరేమనుకుంటే నాకేంటి? అనుకుంటోన్న పూరి, తాజాగా ఓ ప్రయోగానికి శ్రీకారం చుట్టబోతున్నాడు. అదీ సంగీత దర్శకుడిగా అవతారమెత్తబోతున్నాడట. తన తమ్ముడు సాయిరాంశంకర్ హీరోగా తెరకెక్కబోతోన్న సినిమాకి పూరి సంగీతం అందిస్తాడట. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి. అన్నట్టు, లారెన్స్ ఆ మధ్యన 'డాన్' సినిమాకి సంగీతం అందించి, డప్పులతో ప్రేక్షకుల చెవుల్లో తుప్పు వదిలించేశాడు. మరి పూరి డప్పులెలా వుంటాయో.!



# మెహర్ 'గురి' తప్పలేదట...



**టాలీవుడ్‌లో** బిగ్గెస్ట్ హిట్టు కొడ్తానని మీడియాకెక్కి డిజాస్టర్ మూవీ ఆఫ్ టాలీవుడ్ అనే కిరీటం కోసం 'కష్టపడ్డాడు' దర్శకుడు మెహర్ రమేష్. ఆ విషయం 'శక్తి' సినిమా చూసినోళ్ళందరికీ అర్థమయినా, ఇంకా ఇంకా సినిమా ప్రమోషన్ కోసం మెహర్ రమేష్ నానా తంటాలూ పడ్తున్నాడు. అనుకున్నది అనుకున్నట్లుగానే తెరకెక్కించాననీ, సినిమాకి మంచి ఫీడ్ బ్యాక్ వస్తోందనీ, టాలీవుడ్‌లో 'శక్తి' బిగ్గెస్ట్ హిట్‌గా నిలుస్తుందనీ మెహర్ రమేష్ డబ్బా కొట్టేస్తున్నాడు మీడియా ముందుకొచ్చి. మామూలుగా అయితే ఇలాంటి సినిమాలకు ప్రమోషన్ చేయడానికైనా దర్శక నిర్మాతలు సాహసిస్తుంటారు. అందునా, 1983లో రాజులు, రాజ్యాలు.. గుర్రాలేంటి.. అంటూ మెహర్ రమేష్‌కి జనం చీవాట్లు పెట్టేస్తున్నా.. అబ్బే అవేవీ నాక్కాదు.. అని దులిపేసుకుంటూ పోతోన్న మెహర్ రమేష్ 'గురితప్పలేదు' అని చెబుతున్న మాటలు, బహుశా ఏ 'పరమవీరచక్ర' రికార్డును బ్రేక్ చేయడానికో గురిపెట్టి వుంటాడనే వెటకారాలకు తావిస్తున్నాయి.

## గోపీచంద్‌తో మళ్ళీ ఏలేటి?

గోపీచంద్‌తో ఇంతకు ముందు ఒక్కడున్నాడు చిత్రం రూపొందించిన చంద్రశేఖర్ ఏలేటి మళ్ళీ గోపీచంద్‌తో మరో చిత్రాన్ని రూపొందించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని తెలుస్తోంది. గోపీచంద్ ప్రస్తుతం కృష్ణవంశీ దర్శకత్వంలో నల్లమలుపుబుజ్జి నిర్మిస్తున్న మొగుడు అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రం అనంతరం చంద్రశేఖర్ ఏలేటి దర్శకత్వం వహించే చిత్రంలో గోపీచంద్ అంగీకరించాడని సమాచారం.

**టాలీవుడ్‌లో** కెరీర్ అటకెక్కిపోయిందనుకున్న సమయంలో వచ్చిన 'మంగళ' సినిమా హిట్టవ్వకపోయినా, ఛార్మికి మళ్ళీ లైఫ్ ఇచ్చింది అవకాశాల పరంగా. ఐటమ్ సాంగులకెక్కువ.. హీరోయిన్ ఇమేజ్‌కి తక్కువ.. అన్నట్టున్న ఛార్మి కెరీర్ ఒక్కసారిగా మళ్ళీ పైకి లేచిందంటే, అదంతా 'మంగళ' పుణ్యమేనని చెప్పక తప్పదు. ప్రస్తుతం 'సేవకుడు' సినిమాలో శ్రీకాంత్ సరసన నటిస్తోన్న ఛార్మి, ఈ సినిమాలో హీరో శ్రీకాంత్‌తో ఆన్ స్క్రీన్ రొమాన్స్‌లో రెచ్చిపోయిందట. 'సేవకుడు' సినిమాతో మళ్ళీ టాలీవుడ్‌లో తన హవా ప్రారంభమవుతుందని ఛార్మి చాలా ధీమాతో చెబుతోంది. గ్లామర్‌లో తనతో ఎవరూ పోటీ పడలేరన్నంతగా 'సేవకుడు' సినిమాలో ఛార్మి రెచ్చిపోయిందని ఇన్‌సైడ్ సోర్సెస్ కథనం. ఆన్ స్క్రీన్ రొమాన్స్ విషయంలోనూ.. ఎక్స్‌పోజింగ్ విషయంలోనూ ఛార్మి ఎప్పుడూ ముందంజలోనే వుంటోన్నా, పాపం ఈ మధ్య ఆమెకు సక్సెస్‌లే కలిసిరావడం లేదు. 'సేవకుడు' సినిమా కోసం ఆమె పడ్డ 'కష్టానికి' తగిన ఫలితం దక్కుతుందో లేదో వేచి చూడాల్సిందే.

# పాపకు హ్యాండిచ్చిన పవన్‌కళ్యాణ్



**సుమంత్‌తో** హీరోయిన్‌గా నటించి టాలీవుడ్‌లో 'బోణి' కొట్టిన కృతి కర్బంద లక్కీగా పవన్‌కళ్యాణ్‌తో నటించే ఛాన్స్ కొట్టేసింది. 'తీన్‌మార్' ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో వచ్చే అర్జున్ పాల్వాయ్‌తో లవ్‌స్టోరి నడిపే వసుమతి క్యారెక్టర్‌లో నటించేసింది. పవన్‌కళ్యాణ్‌లాంటి పెద్ద హీరోతో నటిస్తోంది కాబట్టి హీరోయిన్‌గా మంచి బ్రేక్ వస్తుందని ఆశించింది. కానీ, పాప ఆశలు గల్లంతు అయ్యాయి. తీన్‌మార్‌లో వున్న కొన్ని మైనస్సుల్లో ఫస్ట్ వినిపిస్తున్న పేరు కృతి కర్బంద కావడం బాధాకరం. ఇంతకుముందు పవన్‌కళ్యాణ్ సరసన నటించిన హీరోయిన్లలో పనికిరాకుండా పోయిన అదితి గోవిత్రికర్, నేహ, మీరా చోప్రా, నికీషా పటేల్‌లాగే కృతి కూడా వెనక్కి వెళ్ళిపోతుందా లేక హీరోయిన్‌గా తనని తాను ప్రూవ్ చేసుకునే మరో మంచి అవకాశం ఆమె తలుపు తడుతుందా? వేచి చూద్దాం.



## శ్రీకాంత్‌ను వేడెక్కిస్తున్న ఛార్మి



# నేనెవరికీ లొంగలేదు....

'సినిమాల్లో ఛాన్సులకోసం దర్శక నిర్మాతలతో మనసొప్పకపోయినా క్లోజ్‌గా మూవ్ అవ్వాలి.. హీరోలూ ఛాన్స్ దొరికితే వేధింపులకు గురిచేస్తుంటారు.. అలాంటి వేధింపులకు నేనూ గురయ్యానుగానీ, ఎవరికీ తలొగ్గలేదు.. అందుకే హీరోయిన్‌గా నిలదొక్కు కోలేకపోయా.." అంటూ సెక్సీభామ మీరాచోప్రా ఈ మధ్యనే చేసిన వ్యాఖ్యకు వివాదాస్పదమయ్యాయి. తెలుగులో 'బంగారం', 'వాన' సినిమాల్లో నటించిన మీరాచోప్రా, తమిళంలోనూ పలు సినిమాల్లో నటించింది. దర్శక నిర్మాతల్ని నానా తిప్పలూ పెట్టేయడంలో మీరాచోప్రా తర్వాతే ఎవరైనా.. అన్నంతగా 'బ్యాడ్‌నేమ్' సంపాదించుకుంది. నితిన్‌తో మీరాచోప్రా నటించిన 'మారో' సినిమా ఐదేళ్ళుగా విడుదలకు నోచుకోలేదంటే, అప్పట్లో మీరాచోప్రా దర్శక నిర్మాతల్ని ముప్పుతిప్పలు పెట్టడమే కారణమని టాలీవుడ్‌లో గుసగుసలు విన్పిస్తున్నాయి. తమిళనాట అమ్మడి గురించి కథలు కథలుగా చెప్పేస్తుంటారు దర్శక నిర్మాతలు. ఇంత బ్యాడ్ ఇమేజ్ వున్న మీరాచోప్రా, పబ్లిసిటీ కోసం దర్శక నిర్మాతలు, హీరోలపై చేసిన వ్యాఖ్యలపట్ల తమిళ సినీ పరిశ్రమ చాలా సీరియస్ అవుతోందిట.

# షిర్డిసాయిబాబాగా నాగార్జున





**నాగార్జున,** రాఘవేంద్రరావు కాంబినేషన్‌లో వచ్చి సంచలనం సృష్టించిన అన్నమయ్య, శ్రీరామదాసు చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో మరో భక్తిరస చిత్రం షిర్డి సాయిబాబా రాబోతోందని వార్తలు వస్తున్నాయి. ఆ మధ్య నాగార్జున షిరిడీ వెళ్ళి సాయిబాబాను దర్శించుకొని వచ్చినప్పటి నుంచి ఈ వార్త మరింత ప్రచారంలోకి వచ్చింది. రాఘవేంద్రరావు షిరిడీ సాయిబాబాగా నాగార్జునను చూపించబోతున్నాడని, దీనికి సంబంధించిన కథను నాగార్జునకు వినిపించడం, అతను ఓకే అనడం కూడా జరిగిందని సమాచారం. అయితే దీనికి సంబంధించి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు. కానీ అయితే వీరిద్దరి కాంబినేషన్‌లో షిర్డి సాయిబాబా సినిమా రాబోతోందన్నది మాత్రం విశ్వసనీయ సమాచారం. అదే నిజమైతే అన్నమయ్య, శ్రీరామదాసు తర్వాత ఈ సినిమా వీళ్ల కాంబినేషన్‌లో హ్యాట్రిక్ మూవీ అవుతుందన్నమాట.

# బాబాయ్ సలహా అబ్బాయి వింటాడా?



**వరుసగా** పరాజయాలు ఎదుర్కొంటున్న తరుణంలో నందమూరి బాలకృష్ణకు మళ్ళీ పూర్వవైభవం తెచ్చిన చిత్రం 'సింహా'. ఈ చిత్రం ప్రారంభంలో దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ ప్రతిభను కాస్త అనుమానంగానే చేసిన ఈ నందమూరి అందగాడు ఎట్టకేలకు చిత్రం సెట్స్ మీదకు వెళ్లిన తర్వాత సినిమా పట్ల శ్రీనుకు వున్న క్లారిటి, ప్యాషన్ చూసి అతను చెప్పిందే చేశాడు. అతనికి పూర్తి స్వేచ్ఛనిచ్చాడు. దాని మూలంగానే సింహా 2010లో బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలిచింది. ఇక ఈ విజయం తర్వాత నందమూరి అభిమానుల ఆనందోత్సవాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రస్తుతం బోయపాటి, ఎన్టీఆర్‌తో ఓ సినిమాని తెరికెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్ర కథ విషయంలో పలుసార్లు శ్రీనుతో డిస్కస్ చేసి మార్పులు చేర్పులు సూచించిన తారక్ (ఎన్టీఆర్) ఫైనల్‌గా ఎం. రత్నం ఇచ్చిన కథతో తన సినిమాతో చేయమని బోయపాటిని ఆదేశించాడు. ఇక ఆ కథను తన స్టయిల్‌లో మార్చుకొని శ్రీను ప్రస్తుతం ఎన్టీఆర్‌తో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. అయితే కథలో ఎక్కువగా ఇన్‌వాల్వ్ అవుతున్న ఎన్టీఆర్‌కు బాబాయ్ బాలయ్య ఓ సలహా ఇచ్చాడట. సింహా చిత్రం అంతపెద్ద హిట్ అవ్వటానికి కారణం శ్రీనుయే. అతను చెప్పింది చెప్పినట్లు నువ్వు చేస్తే తప్పకుండా సినిమా మంచి ఫలితాన్ని ఇస్తుంది. సింహా విషయంలో అదే జరిగింది. శ్రీనును నమ్మి సినిమా చెయ్యి. అంతే తప్ప నువ్వు తలదూర్చకు. నిన్ను తన సినిమాలో ఎలా చూపించాలో అతనికి తెలుసు అని బాలయ్య ఎన్టీఆర్‌కు సూచించినట్లుగా సమాచారమ్. అయితే బాబాయ్ సలహాను అబ్బాయ్ ఎంత వరకు పాటిస్తాడో చూద్దాం.

# వెంకీ మూడో సినిమా హిట్టా? యావరేజా?



**ఇప్పటికి** వెంకటేష్ త్రిష రెండు సినిమాల్లో నటించారు. ఆ రెండిట్లో ఒకటి (ఆడవారి మాటలకు అర్థాలు వేరులే) హిట్ గాకా మరొకటి (నమో వెంకటేశా) యావరేజ్. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి జత కడుతున్నారు. 'డాన్‌శీను' ఫేమ్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బెల్లంకొండ సురేష్ నిర్మించే 'బాడీగార్డ్' చిత్రంలో వెంకటేష్‌తో త్రిష నటిస్తోంది. మలయాళంలో బాడీగార్డ్‌గా, తమిళంలో కావలన్‌గా రూపొందిన చిత్రానికి రీమేక్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తెలుగులో 'బాడీగార్డ్' అనే పేరును పరిశీలిస్తున్నారని సమాచారం. తమిళంలో ఇంగ్లీషు పేర్లు పెట్టడం నిషిద్ధం కాబట్టి కావలన్ అనే పేరు పెట్టారు. అయితే మన తెలుగులో హీరోలు, నిర్మాతలు తప్ప ఎవరూ తెలుగువారు ఉండరు కాబట్టి.. సినిమా పేరు ఏ భాషలో ఉన్నా ఎవరూ పట్టించుకోరు. అందువల్ల తెలుగులో ఈ చిత్రానికి 'బాడీగార్డ్' అనే పెట్టు పెట్టడంఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నాగవల్లి అనంతరం ఇమ్మీడియట్‌గా బెల్లంకొండకు వెంకటేష్ సినిమా చేస్తుండడం విశేషం. మరి వెంకటేష్, త్రిష మూడోసారి జత కడుతున్న ఈ చిత్రం మొదటి చిత్రంలా సూపర్‌హిట్ అవుతుందో లేక రెండో చిత్రంలా యావరేజ్‌గా ఆడుతుందో... లేకపోతే రెంటికీ మధ్య నిలుస్తుందో చూడాలి. ఇక పోతే ఈ చిత్రం అతి త్వరలో సెట్స్‌కు వెళ్ళనుంది కాబట్టి... ప్రస్తుతానికి తేజ దర్శకత్వంలో వెంకటేష్ నటించనున్నారని ప్రచారంలో ఉన్న 'సావిత్రి' వాయిదా పడినట్లేనని అనుకోవచ్చు.

# అందాల్ని ఆరబోసిన స్నేహా...



**హోమ్లీ తార** స్నేహకు ఇప్పుడు టాలీవుడ్‌లో అవకాశాలు కరువయ్యాయి. ఓవర్ ఎక్స్‌పోజింగ్‌కు దూరంగా ఉండే ఈ తారకు తెలుగు సినీ పరిశ్రమలో ఎక్కువగా హోమ్లీ పాత్రలే లభించాయి. గత కొద్ది కాలంగా తెలుగు సినిమాల్లో అవకాశాల కోసం ఎదురు చూస్తోన్న ఈ అందాలభామ అడపాదడపా తమిళంలో నటిస్తోంది. ఇక హోమ్లీగా ఉంటే లాభం లేదనుకున్నదో..ఏమో.. ఈ ముద్దుగుమ్మ ఈ మధ్య కాస్త హాట్ హాట్‌గా కనిపించడానికి ప్రయత్నిస్తోంది. అందుకు సాక్ష్యమే గోవా సినిమా. సీనియర్ దర్శకుడు కోదండరామిరెడ్డి కొడుకు హీరోగా రూపొందిన తమిళ చిత్రం 'గోవా'లో స్నేహ అందాలను యదేచ్ఛగా ఆరబోసింది. ఏకంగా ఈ చిత్రంల్లో ఈ ముద్దుగుమ్మ బికినీ కూడా వేసిందట.. ఈ చిత్రాన్ని 'గోవా' పేరుతోనే తెలుగులోనూ విడుదల చేస్తున్నారు. మాజీ ప్రేమ జంట శింబు, నయనతారలు ఈ సినిమాలో అతిథి పాత్రల్లో తళుక్కున మెరవబోతున్నారు. సో.. త్వరలోనే తెలుగు ప్రేక్షకులు కూడా స్నేహను బికినీలో చూడబోతున్నారన్నమాట..

# మనోతేజ్ కాదు... 'మనీ'తేజ్



**సినిమా** ఇండస్ట్రీలోకి హీరోగా ప్రవేశించాలంటే రెండు రకాల బ్యాక్ గ్రౌండ్స్‌లో ఏదో ఒక బ్యాక్ గ్రౌండ్ తప్పనిసరిగా ఉండాలి. అయితే సినిమా బ్యాక్‌గ్రౌండ్ అయినా ఉండాలి, లేకపోతే ఫైనాన్షియల్ బ్యాక్‌గ్రౌండ్ అయినా ఉండాలి. రెండో రకం బ్యాక్‌గ్రౌండ్‌తో హీరోగా రంగ ప్రవేశం చేస్తున్నాడు మనోతేజ్ అనే యువకుడు. గూడూరు శివరామకృష్ణ అనే ఓ సౌండ్ పార్టీ తన తనయుడు మనోతేజ్‌ను హీరోగా పరిచయం చేయిస్తూ 'బబ్లు' పేరుతో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. అదితిశర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి చక్రి సంగీతాన్ని అందిస్తున్నాడు. వచ్చే నెలలో ఈ చిత్రం విడుదల కానుంది. చిరంజీవి తనయుడు రామ్‌చరణ్‌తేజ్, మేనల్లుడు ధరమ్‌తేజ్, నాగబాబు తనయుడు వరుణ్‌తేజ్ వంటివారిలా తను కూడా రాణించొచ్చనే ఉద్దేశ్యంతోనో 'మనోతేజ్' చిత్ర పరిశ్రమకు ప్రవేశిస్తున్నాడు. కాకపోతే, మనోతేజ్ అనేది అతని ఒరిజినల్ పేరా.. లేక సినిమా పేరా అన్నది తెలియాల్సి ఉంది!



# ఇలియానాపై మండిపడుతున్న ఎన్టీఆర్

**'శక్తి'** ప్రమోషన్ కోసం అశ్వనీదత్ ఇలియానాను పిలిస్తే రానని చెప్పిందట. అందుకు సీరియస్ అయిన అశ్వనీదత్ ఆమెపై ఫిలించాంబర్‌లో కంప్లయింట్ ఇవ్వడం వరకూ వెళ్ళాడు. దానికి ఇలియానా స్పందిస్తూ 'నేను ఇష్టం లేకుండా చేసిన సినిమా 'శక్తి'. నాకు చెప్పిన కథ ఒకటి. తీసిన కథ మరోటి. సినిమా తీస్తున్నప్పుడే ఫ్లాప్ అవుతుందన్న ఫీలింగ్ కలిగింది నాకు. ఇప్పుడదే జరిగింది. అందుకే ఈ సినిమాలో పార్ట్ అవ్వదలుచుకోలేదు' అని చెప్పింది. ఈ విషయం తెలిసిన ఎన్టీఆర్ మండిపడ్డాడు. శక్తి ఫ్లాప్ అవుతుందని ముందే తెలుసని ఇలియానా చెప్పడం ఓ బాధ అయితే, శక్తి విషయంలో తనకు ఆ జడ్జిమెంట్ లేకపోవడం మరో బాధ. ఇది తలుచుకొని ఎన్టీఆర్ తనలో తనే మధనపడుతున్నాడు. ఇదంతా చూస్తుంటే ఇకపై ఇలియానాను తన సినిమాల్లో ఎంకరేజ్ చేసేది లేదని ఎన్టీఆర్ డిసైడ్ అయినట్టు అనిపిస్తోంది.




# మలయాళంలో మగధీర

**అల్లు అర్జున్** నటించిన చాలా సినిమాలు మలయాళంలో డబ్ అయ్యాయి. ఆ విధంగా మళయాళ ప్రేక్షకుల్లో అల్లు అర్జున్‌కి కొంత క్రేజ్ వుంది. అలాంటి వాటిని క్యాష్ చేసుకోవడంలో ఎప్పుడూ ముందుండే అల్లు అరవింద్ కొడుకు పేరును వాడుకుంటున్నాడు. తెలుగులో బ్లాక్‌బస్టర్ హిట్ అయిన 'మగధీర'ను మలయాళంలో 'ధీర' పేరుతో డబ్ చేస్తున్నాడు. గీతా ఆర్ట్స్‌తో కలిసి పల్లవి ఫిలింస్ సంస్థ ఈ చిత్రాన్ని కేరళలో రిలీజ్ చేస్తున్నారు. మే నెలలో విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించిన పబ్లిసిటీ కేరళలో స్టార్ట్ చేశారు. ఈ సినిమా ప్రమోషన్ కోసం అల్లు అర్జున్ కూడా అక్కడికి వెళతాడని తెలుస్తోంది.

# సినిమా కబుర్లు



❖ హృతిక్ రోషన్ - కరీనా కపూర్ కలిసి కెమెరా ముందుకు రాబోతున్నారు. వీరిద్దరూ జంటగా నటించే నాలుగో చిత్రమిది. ఇంతియాజ్ అలీ దర్శకత్వం వహిస్తారు. విచిత్రం ఏమిటంటే... హృతిక్ తొలి చిత్రం 'కహోనా ప్యార్‌హై' లో కరీనా నాయికగా నటించాల్సింది. అప్పుడు మధ్యలో తప్పించారామెను.



❖ దర్శకుడు పూరి చేతుల మీదుగా ఛార్మి హిందీలోకి ప్రవేశిస్తోందా? ఔననే అంటున్నాయి తెలుగు సినీ వర్గాల. అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రధారిగా 'బుడ్డా' చిత్రాన్ని రూపొంది స్తున్నాడు పూరీ. అందులో ఛార్మీ ఓ ముఖ్య భూమిక పోషిస్తుందని సమాచారం. అలాగే పూరీ సోదరుడు సాయిరామ్ శంకర్ చిత్రంలోనూ ఆమే హీరోయిన్.



❖ శ్రీకాంత్ 'విరోధి'గా మారారు. మరేం లేదు... ఆయన కొత్త చిత్రం పేరు అది. ఈ సినిమాకి నీలకంఠ దర్శకత్వం వహిస్తు న్నారు. ప్రస్తుతం చిత్రీకరణ సాగుతోంది. 'విరోధి'కి శ్రీకాంత్ సోదరుడు అనిల్ మేకా నిర్మాత. పూర్తి వివరాలు కొద్ది రోజుల్లో తెలుస్తాయి.



❖ శ్రుతి హాసన్‌తో కలసి కథానాయిక స్థానాన్ని పంచుకోబో తోంది హన్సిక. వీళ్లిద్దరూ దిల్‌రాజు నిర్మించే చిత్రంలో కథానాయికలుగా నటిస్తారు. సిద్ధార్ధ్ కథానాయకుడు. 'ఓ మై ఫ్రెండ్' పేరుతో రూపొందే ఈ చిత్రానికి వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తారు.




❖ అల్లు అర్జున్ 'బద్రీనాథ్' తరువాత చేయబోయే చిత్రం ఏమిటీ అంటే... త్రివిక్రమ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయని సమాచారం. వేసవిలో బద్రీనాథ్ విడుదలవుతుంది. ఆ తరువాత చేయబోయే సినిమా కోసం... ఇటీవల బన్నీని దర్శకుడు కలిసి కథ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే వీరి చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు కొద్దిరోజుల్లో వెల్లడవుతాయంటున్నారు.



❖ 'అలా మొదలైంది' చిత్రంతో తెరంగేట్రం చేసిన కథానాయిక నిత్యమీనన్. ఈ కేరళకుట్టి సిద్ధార్థ్ సరసన నటించబోతోంది. వేణుశ్రీరామ్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఇటీవల లాంఛనంగా చిత్రీకరణ మొదలైంది.



❖ బెంగాలీ భామ రిచా గంగోపాధ్యాయ పుట్టింది ఇండియాలో అయినా పెరిగింది మాత్రం అమెరికాలో. నటన మీద ఇంట్రెస్ట్‌తో అనుపమ్‌ఖేర్ యాక్టింగ్ స్కూల్లో శిక్షణ పొందిన ఈ సుందరి 2007 సంవత్సరంలో అమెరికాలో జరిగిన అందాల పోటీల్లో 'మిస్ ఇండియా-యు.ఎస్' కిరీటాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత ముంబాయికి మకాం మార్చి మోడలింగ్ రంగంలో ఓ వెలుగు వెలిగింది. ఈ మధ్యనే వచ్చిన 'లీడర్' సినిమాలో తన టాలెంట్ నిరూపించుకొని వెంకటేష్ సరసన హీరోయిన్ ఛాన్స్ కొట్టేసిన ఈ అందాల తార ఇంకా పేరు తెచ్చుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశిద్దాం.



❖ కత్రినాకైఫ్ త్వరలో అమీర్‌ఖాన్‌తో ఆడిపాడబోతోంది. యశ్‌రాజ్ ఫిలిమ్స్ నిర్మించే ధూమ్-3కోసం వీరిద్దరూ జోడీ కడుతున్నారు. అమీర్‌తో నటించే నాయకకోసం కత్రిన, ప్రియాంక, దీపిక పేర్లు పరిశీలించారు. అవకాశం కత్రిననే వరించింది. విజయకృష్ణ ఆచార్య దర్శకత్వం వహిస్తారు.



❖ బెంగాలీ భామ మధురిమ బెనర్జీ మోడలింగ్ నుంచి హిందీ రంగానికి అక్కడి నుంచి తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టింది. 'ఆ ఒక్కడు' సినిమాలో అజయ్ సరసన హీరోయిన్‌గా పరిచయమైన మధురిమ నటించిన తెలుగు చిత్రాలు తక్కువే అయినా అటు సినీపరిశ్రమను, ఇటు ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇటీవల వంశీ దర్శకత్వంలో వచ్చిన 'సరదాగా కాసేపు' సినిమా కూడా మధురిమకి కొంత మేలు చేసిందనే చెప్పాలి. గ్లామరస్ స్టార్‌గానే కాకుండా మంచి నటిగా కూడా నిరూపించుకోవాలని ఎంతో ఆశ పడుతోంది. ఈ అమ్మడి కోరిక నెరవేరుతుందనే భావిద్దాం.



# ఈ ఇద్దరు హీరోలు... ఆ ఇద్దరు హీరోయిన్లతో....

**ఇద్దరు** హీరోయిన్లు వరుసగా రెండు చిత్రాల్లో.. ఒకరు మెయిన్ హీరోయిన్‌గా, మరొకరు సెకండ్ హీరోయిన్‌గా నటించడం ఇంతకుముందెప్పుడైనా జరిగిందా ? ఆ విషయం మనకు సరిగ్గా తెలియదు కానీ.. ప్రస్తుతం అలా జరుగుతుండడం పరిశ్రమవర్గాలలో ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. 'మిస్టర్ పర్‌ఫెక్ట్'లో కాజల్ మెయిన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, తాప్సీ సైడ్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం రేపు విడుదల కాబోతున్నది. ఇక వచ్చే నెలలో విడుదల కానున్న 'వీర' చిత్రంలోనూ కాజల్ మెయిన్ హీరోయిన్.. తాప్సీ సెకండ్ హీరోయిన్ కావడం విశేషం. రవితేజ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి రమేష్‌వర్మ దర్శకుడు. గణేష్ ఇందుకూరి నిర్మాత. వరుసగా రెండు చిత్రాలు మంచు బ్రదర్స్ మనోజ్, విష్ణులతో చేసిన తాప్సీ.. చిన్న హీరోల చిత్రాల్లో మెయిన్ హీరోయిన్‌గా చేయడం వల్ల కంటే.. పెద్ద హీరోల సినిమాల్లో సెకండ్ హీరోయిన్‌గా చేయడం మేలని డిసైడై పోయిన తాప్సీ వరుసగా రెండు చిత్రాల్లో సైడ్ హీరోయిన్‌గా చేస్తోంది. మరి సైడ్ హీరోయిన్‌గా చేస్తున్న ఈ రెండు సినిమాలతో వచ్చే గుర్తింపుతో మిగతా హీరోయిన్సనందర్నీ సైడేసేసి టాలీవుడ్‌లో. టాప్ హీరోయిన్ కావాలన్న తాప్సీ కల నెరవేరుతుందో లేదో చూడాల్సిందే!

# సారా ప్రేమలో మునిగి తేలుతున్న విరాట్



**క్రికెటర్లు..** హీరోయిన్లతో ప్రేమాయణాలు నడపడం కొత్తేమీకాదు! టైగర్ పటౌడీ - షర్మిలా టాగోర్.. అజరుద్దీన్ - సంగీతా బిజ్లాని... రిచర్డ్స్ - నీనా గుప్తాల లవ్ ఎఫైర్లు తెలిసిన విషయమే ! ఇప్పుడదే బాటలో యువ సంచలనం విరాట్ కొహ్లీకాలు పెట్టాడు. సారీ... మనసుపెట్టాడు! ఫెమీనా మాజీ మిస్ ఇండియా, హీరోయిన్ సారాజేన్ డయాస్‌తో మనోడు రెణ్నెల్లుగా ఫుల్లుగా ప్రేమలో మునిగితేలుతున్నాడట. ఇంటర్‌నెట్‌లో చాటింగ్‌లు, అప్పుడప్పుడు సీక్రెట్ మీటింగ్‌లు మామూలే. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ఓ పార్టీలో కలుసుకున్న వీరిద్దరూ.. ఆ తరువాత నుంచి ఒకరంటే ఒకరు పడిచచ్చే స్థాయికి వెళ్లారని సన్నిహిత వర్గాలు కోడై కూస్తున్నాయి! బెంగళూర్ లోని ఓ బార్‌లో ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా దగ్గరైన ఈ జంట.. ఆ పార్టీ జరిగిన రాత్రంతా తమను విడదీయడం మరెవ్వరికీ సాధ్యం కాదన్న రీతిలో 'సన్నిహితం'గా మెలిగారట. ఈ ప్రేమ వ్యవహారాన్ని సారా ఫ్రెండ్స్ కూడా ధృవీకరిస్తున్నారు. సారా ఎప్పుడు చూసినా అతని (కోహ్లీ)తో ఫోన్‌లో ఊసులాడుతూనే ఉంటోందని ఆమె స్నేహితురాలు తెలిపింది. ఇక వరల్డ్‌కప్ సమయంలో మ్యాచ్‌లు వీక్షించేందుకు ప్రియురాలిని కోహ్లీ ఆహ్వానించాడు కూడా! అయితే అమ్మడు ఏదో సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో బిజీగా ఉండడంతో కుదర్లేదట..ప్చ్! ఏమైనా తన మానస చోరుడి ఆహ్వానాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది పాపం.

# త్వరలో చిరంజీవి సినిమా ప్రారంభం



రాజకీయాల్లో 'స్టార్' అన్పించుకోలేకపోయిన చిరంజీవి, సినిమాల్లో రీ-ఎంట్రీ ఇవ్వడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు చాలాకాలంగా వార్తలొస్తున్నా, సినిమాల్లో నటించడం ఖాయమని చిరంజీవి హీరోగా ప్రాజెక్ట్ ఇప్పటిదాకా కన్‌ఫర్మ్ కాలేదు. తాజాగా, చిరంజీవి సినిమాకి తానే దర్శకత్వం వహించనున్నట్లు ప్రకటించిన ప్రముఖ దర్శకుడు వినాయక్, త్వరలోనే ఆ సినిమా ప్రారంభమవుతుందని వెల్లడించాడు. 'బ్రదినాథ్' సినిమా తర్వాత చిరంజీవి హీరోగా తెరకెక్కబోయే సినిమాకి తాను దర్శకత్వం వహించనున్నానన్నాడు వినాయక్. చిరంజీవితో 'ఠాగూర్' చిత్రాన్ని గతంలో తెరకెక్కించిన వినాయక్, ఆ సినిమాతో మెగా సక్సెస్‌నిమెగాభిమానులకు అందించిన సంగతి తెల్సిందే. ఇక, రాజకీయాల్ని పక్కనపెట్టి సినిమాల్లోకి రీ-ఎంట్రీ ఇస్తోన్న చిరంజీవి, వినాయక్ సినిమాతో టాలీవుడ్‌లో మళ్ళీ ప్రభంజనం సృష్టించగలరా.? వేచి చూడాల్సిందే.

# బాలయ్యకి 'నాయుడు' కలిసొస్తాడా.?

బాలకృష్ణకీ, సింహంకీ ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. టైటిల్‌లో సింహం ఉంటే బాలకృష్ణ ఎక్కువ సార్లు హిట్లిచ్చాడు. ఓ రకంగా బాలకృష్ణ సినిమాలన్నిటికీ సింహం అనే పేరు కలిసొచ్చేలా టైటిల్ పెట్టాలని అభిమానులు ఆశించేట్టుగా సక్సెస్ అయ్యాడు. ఒకవేళ సినిమాకో కొత్త పేరు టైటిల్ పెట్టడం కుదరకపోతే 'సింహా 1', 'సింహా 2' అంటూ సిరీస్• మెయింటైన్ చేస్తే ఫర్లేదనే వారున్నారు. అయితే ప్రాక్టికల్‌గా ప్రతి సినిమాకీ సింహా అనే టైటిల్ పెట్టలేరు కాబట్టి బాలయ్య తాజా చిత్రానికి 'మహదేవనాయుడు' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. 'నాయుడు' పేరు వినగానే నందమూరి అభిమానులకి 'నరసింహనాయుడు' గుర్తొస్తాడు. అయితే బాలయ్య వ్యతిరేకులకి మాత్రం 'పలనాటి బ్రహ్మనాయుడు' గుర్తుకొచ్చేస్తాడు. మరి ఈ 'మహదేవనాయుడు' అభిమానులు కోరుకునే నాయుడౌతాడా లేక వ్యతిరేకులు నవ్వుకునే నాయకుడౌతాడా? అన్నట్టు 'నరసింహనాయుడు'లో సింహముంది కానీ మిగిలిన రెండు టైటిల్స్‌లో. సింహం లేదు. పరుచూరి మురళికి కుదిరితే ఈ పేరులో ఎలాగోలా సింహాన్ని ఇరికించేస్తే సెంటిమెంట్ వర్కవుట్ అయిపోతుంది. ఏమంటారు?




# హిట్టు కోసం తపిస్తున్న తాప్సీ



**ఎంతో** మంది హీరోయిన్లకు లైఫ్ ఇచ్చిన రాఘవేంద్రరావు 'ఝుమ్మంది నాదం'తో సెక్సీ డాల్ తాప్సీని హీరోయిన్‌గా పరిచయం చేశాడు. మొదటి సినిమాతోనే క్రేజీ హీరోయిన్‌గా అందరి దృష్టినీ ఆకర్షించింది తాప్సీ. అప్పుడు ఆమెకు వున్న క్రేజ్ చూస్తే టాప్ హీరోయిన్ అయిపోతుందని అందరూ అనుకున్నారు. అయితే ఆ తర్వాత విష్ణుతో చేసిన వస్తాడు నారాజు డిజాస్టర్ కావడం, తమిళ్‌లో చేసిన ఆడుకాలం కూడా నిరాశపర్చడంతో అప్పటివరకు ఆమెకు వున్న ఫాలోయింగ్ తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు ప్రభాస్‌తో చేస్తున్న 'మిస్టర్ పర్‌ఫెక్ట్'పైనే ఆమె తన ఆశలన్నీ పెట్టుకుంది. ఈ సినిమా హిట్ అయి తన కెరీర్‌ను మలుపు తిప్పేస్తుందని ఆశపడింది. మిస్టర్ పర్‌ఫెక్ట్ సినిమా ఎలా ఉన్నప్పటికీ తాప్సీ కోరిక మాత్రం ఇప్పట్లో తీరే అవకాశం కనిపించడం లేదని ఫిలింనగర్ టాక్.

# చరణ్ కొత్తగా ఏం చూపిస్తాడో...



**అల్లు అర్జున్** 'దేశముదురు' సినిమాతో సిక్స్ ప్యాక్ చూపించేశాడు. ఒకడుగు ముందుకే హీరో నితిన్ ఎయిట్ ప్యాక్ చూపించేశాడు. ప్రభాస్ కండలు తిరిగిన శరీరాన్ని చాలా సినిమాల్లో ప్రదర్శించేశాడు. తానేం తక్కువ తిన్లేదంటూ లేటు వయసులో తన హాట్ ఫిజిక్‌తో అదరగొట్టేశాడు ఈ మధ్య కొన్ని సినిమాల్లో నాగార్జున. ఇంతమంది ఇన్నీ చేసేశాక, రామ్‌చరణ్ కండలు తిరిగిన శరీరంతో ఏం చూపించబోతున్నట్టు.? ఆల్రెడీ 'మగధీర' సినిమాలో దాదాపు సిక్స్ ప్యాక్‌ని ప్రదర్శించేసిన చరణ్, విదేశాల్లో కండలు తిరిగే శరీరం కోసం కసరత్తులు చేసేస్తున్నాడు. 'రచ్చ' సినిమా కోసం చరణ్ ప్రత్యేకంగా ట్రెయినర్‌ని పెట్టుకుని మరీ, కండల్ని పెంచేస్తున్న సంగతి తెల్సిందే. చరణ్ 'రచ్చ' సినిమాలో ప్రదర్శించబోయే ఫిజిక్, టాలీవుడ్‌లో ఇప్పటిదాకా ఏ హీరో ప్రదర్శించలేదని ఇన్‌సైడ్ సోర్సెస్ కథనం. అలా ఇలా కాదు.. హాలీవుడ్ హీరో సిల్వెస్టర్ రేంజ్‌లో చరణ్ కండలు చూపించబోతున్నాడట. కండలు చూపించడం సంగతి సరే సరి.. 'ఆరెంజ్' సినిమాతో చేదు ఫలితాన్ని చూపించిన చరణ్, ముందు అభిమానులు మెచ్చే పక్కా కమర్షియల్ మాస్ సినిమా చేయాల్సి వుంటుంది. మరి, చరణ్ ఆ వైపుగా దృష్టిపెట్టాడో లేదో..!

# ఎన్టీఆరూ కండలు చూపిస్తాడా?



**'శక్తి'** సినిమాలో ఎన్టీఆర్ 'యోధుడి' పాత్రలో చొక్కా విప్పి కండల్ని ప్రదర్శించి వుంటే బావుండేదనేఅభిప్రాయాలు చాలా విన్పించాయి సినీ విమర్శకుల నుంచి. చొక్కా విప్పి కండలు ప్రదర్శించే విషయమై ఎన్టీఆర్ ఆసక్తి ప్రదర్శించలేదనీ, మెహర్ రమేష్ ఎంత ఒత్తిడి చేసినా కండలు పెంచేందుకు జూనియర్ ఎన్టీఆర్ ససేమిరా అన్నాడనీ ప్రచారం జరిగింది టాలీవుడ్‌లో. ఇక, 'శక్తి'పై వచ్చిన విమర్శలను దృష్టిలో పెట్టుకుని, ఎన్టీఆర్ కండలు పెంచాలని డిసైడ్ అయ్యాడట. ప్రస్తుతం పెళ్ళి సెలవుల్లో వున్న ఎన్టీఆర్, బోయపాటి శ్రీను డైరెక్షన్‌లో చేయబోయే సినిమాకి కండలతో ప్రిపేర్ అవనున్నాడని తెలుస్తోంది. ఈ విషయమై బోయపాటి శ్రీను తన సన్నిహితుల వద్ద చూచాయిగా 'ఫీలర్స్' వదిలేస్తున్నాడట. తెలుగు తెరపై కండలు ప్రదర్శించడంలో అల్లు అర్జున్, రామ్ చరణ్, నితిన్ తదితర యంగ్ హీరోలతోపాటు, సీనియర్ హీరోల్లో నాగార్జున కూడా కండలు ప్రదర్శించడానికి ఆసక్తిగా వున్న దరిమిలా, జూనియర్ ఎన్టీఆర్ కూడా కండలు తిరిగిన శరీరాన్ని తెరపై ప్రదర్శిస్తే ఇక నందమూరి అభిమానులకు పండుగే. మరి, ఎన్టీఆర్ కండలు పెంచుతాడన్న గుసగుసల్లో నిజానిజాలెంతో తెలియాలంటే మరికొద్దిరోజులు వేచి చూడాల్సిందే.

# నితిన్‌కు సుడి తిరిగిందా?



**నితిన్** హీరోగా 'సై' చిత్రాన్ని అప్పుడెప్పుడో తెరకెక్కించిన రాజమౌళి, మళ్ళీ నితిన్‌తో సినిమా చేయబోతున్నాడు. అయితే, ఈ సారి నితిన్‌ని ఓ ప్రత్యేక పాత్రలో మాత్రమే రాజమౌళి చూపించబోతున్నాడట. అదీ ప్రభాస్ హీరోగా తెరకెక్కనున్న సినిమాలో. ప్రభాస్‌తో రాజమౌళి ఓ సినిమా తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తోన్న సంగతి తెల్సిందే. ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం రాజమౌళి, నితిన్‌ని సంప్రదించడం, అసలే హిట్టు లేక వున్న నితిన్, రాజమౌళి అడగ్గానే ఓకే చెప్పేయడం జరిగిపోయాయట. ప్రస్తుతానికి గెస్ట్ రోల్‌తో సరిపెట్టుకోమని నితిన్‌కి సూచించిన రాజమౌళి, ఆ సినిమా తర్వాత నితిన్‌తో ఫుల్ లెంగ్త్ రోల్‌లో ఓ సినిమా చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. మొత్తమ్మీద, రాజమౌళి పేరు చెప్పి అయినా, నితిన్ ఫ్లాపుల సుడిగుండంలోంచి గట్టెక్కితే అంతకన్నా కావాల్సిందేముంది నితిన్‌కి.

# నాగ్‌తో బోయపాటి..



ఎన్టీఆర్‌కి బోయపాటి శ్రీను కథ చెప్పాడు... అదింకా అతీ గతీ లేదు. ప్రియమణి హీరోయిన్‌గా జూనియర్ ఎన్టీఆర్‌తో సినిమా కన్‌ఫర్మ్ అని బోయపాటి చెబుతున్నా, అదెప్పటికి తెరపైకి వస్తుందనేది ప్రస్తుతానికి అనుమానమే. 'సింహా'తో హిట్టిచ్చాడన్న అభిమానంతో, మళ్ళీ బాలయ్య పిలిచి అవకాశమిస్తానన్నా, బోయపాటి సరైన కథ చెప్పడంలో విఫలమవుతున్నాడట. ఇవన్నీ చూస్తోంటే, హిట్టిచ్చి కూడా ఇంకో సినిమా చేయడానికి బోయపాటి ఎన్ని అవస్థలు వస్తున్నాడో చాలా తేలిగ్గానే అర్ధమవుతోంది. ఈ విషయాలన్నీ పక్కనపెట్టి, తాజాగా బోయపాటి శ్రీను, నాగార్జునకి ఓ కథ చెప్పాడట. నాగ్ ఆ కథ మెచ్చి, వెంటనే ఓకే చెప్పాశాడట. ఇదీ ఇప్పుడు బోయపాటి తన సన్నిహితుల వద్ద చెబుతోన్నమాట. అయితే, బోయపాటి ఏం చెప్పినా, సినిమా సెట్స్‌పైకి వెళ్తే తప్ప బోయపాటి మాటల్ని నమ్మలేని పరిస్థితి నెలకొందిప్పుడు సినీ పరిశ్రమలో. నాగార్జునతో బోయపాటి సినిమా కన్‌ఫర్మ్ అయ్యిందా? ఇవన్నీ జస్ట్ బోయపాటి సృష్టించిన గాలివార్తేనా.? అనేది తెలియాలంటే మరికొద్దిరోజులు వేచి చూడాల్సిందే.

# దాసరికి అనుష్క చిక్కుతుందా?

**'పరమవీరచక్ర'** సినిమాతో బాలయ్యకు కెరీర్‌లో మర్చిపోలేని ఫ్లాపిచ్చిన ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావు, ఈసారి అనుష్క మీద మనసు పారేసుకున్నాడట. లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు వుందన్న కోణంలో, ఈసారి ఎలాగైనా హిట్ కొడ్తాననే ధీమాతో దాసరి 'రామసక్కనితల్లి' అనే సినిమాని తెరకెక్కించబోతున్నాడు. ఈ సినిమా కోసం అనుష్కని దాసరి ట్రై చేస్తున్నట్లు సమాచారం. అనుష్క అయితే సినిమాకి పబ్లిసిటీ పరంగా బాగా హెల్పవుతుందనీ, బిజినెస్ పరంగానూ పెద్దగా ఇబ్బందులుండవనేది దాసరి ఉద్దేశ్యంగా కన్పిస్తోంది. అయితే, 'పరమవీరచక్ర' సినిమాని అంత తేలిగ్గా టాలీవుడ్‌లో ఎవరూ మర్చిపోలేరుగనుక, దాసరికి అనుష్క మొహం చాటేసే అవకాశాలే ఎక్కువ. మరి, దాసరి తన పాపులారిటీనంతా ఉపయోగించి, అనుష్కని తన సినిమాలో నటింపజేస్తాడా.? అనేది ప్రస్తుతానికి సస్పెన్సే.



# ప్రియుడితో అర్ధరాత్రి షికార్లు...

జెనీలియాకు, రితీష్ దేశ్ ముఖ్‌కీ మధ్య చాలా కాలంగా ఎడతెగని ప్రేమ కొనసాగుతోందనే సంగతి తెలిసిందే. అయితే అప్పుడప్పుడూ వారు అబ్బే.. మా మధ్య ఉన్నది స్నేహమే అని విడివిడిగా స్టేట్ మెంట్స్ ఇస్తుంటారు. తాజాగా వీరిద్దరూ ఇటీవల అర్ధరాత్రి పన్నెండు దాటాక ఓ రెస్టారెంట్‌లో కలిసి ఉండటం కళ్ళబడింది. దాంతో నేషనల్ మీడియా వాళ్లిద్దరి వ్యవహారంపై గట్టిగానే స్పందించింది. అంతేగాక వారిద్దరూ ముద్దూ మురిపాలతో చాలా సేపు ఎంజాయ్ చేసారని రాసుకొచ్చింది. ఆ సమయంలో జెనీలియా ఓ పాట పాడి తన ప్రియుడని సంతోష పెట్టిందని, తమకు పాట పాడటం అర్ధం అయింది కానీ పాట ఏంటనేది తెలియలేదని ఆ రెస్టారెంట్‌లోని సిబ్బంది చెప్పినట్లు సమాచారం. అంతేకాదు.. సినిమాలు లేక ఖాళీగా ఉన్న ఈ ఇద్దరూ ఇలా బిజీ అవుతున్నారని వ్యాఖ్యానించింది కూడా. ఇక జెనీలియాతో తొలి సినిమాలో నటించిన రితీష్ అప్పటినుంచి ఆమెతో బంధాన్ని కంటిన్యూ చేస్తూనే ఉన్నాడు. జెనీలియా ఆరెంజ్ చిత్రం తరువాత ఇప్పటి వరకు టాలీవుడ్‌లోఓ సినిమా ఒప్పుకోలేదు. మొత్తానికి జెన్నీ బేబీ ఇలా ప్రేమ షికార్లలో మునిగితేలుతున్నదన్నమాట.



## అనుష్కమీద అతిప్రేమ కురిపిస్తున్న మహేష్

**అనుష్క** ఇప్పుడు అందరి హీరోలకు హాట్ ఫేవరెట్ అయిపోయిన సంగతి తెలిసిందే. ఒక ఏ హీరోయిన్ నీ పొగడని మహేష్ సైతం ఆమెపై అతి ప్రేమను చూపిస్తూ రీసెంట్ గా మాట్లాడటం అందరనీ ఆశ్చర్యంలో పడేసింది. ఈ మాట అంటున్నదెవరో కాదు.. ప్రిన్స్ మహేష్ బాబు. మా ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఖలేజా' ఫ్లాప్ అయి ఉండవచ్చు. కాని అ సినిమాలో అనుష్క మాత్రం తనకు సరిగ్గా సూటయ్యిందని అంటున్నారు మహేష్‌బాబు. అంతటితో ఆగక, అనుష్క ప్రొపెషనల్ నటి. తనతో పనిచేసిన హీరోయిన్లందరికన్నా ఎక్కువ మార్కులు అనుష్కకే అంటూ కితాబిచ్చాడు. అలాగే ఆ సినిమలో అనుష్కది ఐరన్‌లెగ్ పాత్రే అయినా, ఆ సినిమాకి ఆమె గ్లామర్ ప్రధాన ఆకర్షణ అనీ, ఆమెతో పని చేయడం మరచిపోలేనని మహేష్ చెప్పుకొచ్చారు. మణిరత్నంతో తాను చెయ్యబోయే చిత్రంలో ఆమె పనిచేయటం తనకు ఆనందాన్ని ఇస్తుందని చెప్పకొచ్చాడు. ఇంతకీ హటాత్తుగా మహేష్ కి ఆమె పై అతి ప్రేమ ఒలకపోయాల్సిన అవసరం ఏమొచ్చిందని గుసగుసలు వినిపిస్తున్నాయి.



## తేజకి దెబ్బేసిన సురేష్



**తేజ** దర్శకత్వంలో వెంకటేష్.. "సావిత్రి" అనే టైటిల్‌తో ఓ చిత్రాన్ని ప్రారింభించబోతున్నారంటూ ఆ మధ్య వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడా చిత్రం పూర్తిగా అటకెక్కిసినట్టేనని తెలుస్తోంది. ఈ సినిమా కోసం తీసుకున్న త్రిష డేట్స్ ని బాడీగార్డ్ రీమేక్‌కు మార్చేసి ఆ సినిమాను స్టార్ట్ చేసి షూటింగ్ చేసేస్తున్నారు కూడా. ఆ తర్వాత అయినా ఈ సినిమా ప్రారంభమవుతుందా అంటే అదీ లేనట్టేనని సమాచారం. కథలో పూర్తిగా ఇన్వాల్వ్ అయిన సురేష్ బాబు ఇప్పటికీ కూడా తేజపై నమ్మకం పెంచుకోలేకపోయాడని అదే సినిమా ఆగిపోవటానికి కారణమని అంటున్నారు. అయినా సురేష్ బాబుకి ఇలా ప్రాజెక్టులు నాన్చటం అలవాటేనని, త్వరగా నిర్ణయం తీసుకోడని గతంలో ఆ క్యాంపన్ లో పనిచేసినవారు అంటూంటారు. అది నిజం కాబట్టే దాదాపు రెండున్నర ఏళ్ళుగా తేజ స్క్రిప్టుని అలా పెండింగ్‌లో పెట్టాడని అంటున్నారు. అంతకు ముందు కూడా అమ్మ రాజశేఖర్‌తో గంగ..ది డాన్ అనే సినిమాను ప్రకటించి దానినీ ప్రక్కనపెట్టాడని, సెల్వ రాఘవన్‌తో రానా హీరోగా ప్రారంభించిన సినిమా కూడా అలాగే కొద్దిరోజులు నడిపి అపుచేసాడు కాబట్టి ఈ తేజ, వెంకటేష్ కాంబినేషన్ విషయంలోనూ ఇదే జరిగి ఉంటుంది. పాపం... అసలే కష్టాల్లో ఉన్న తేజకు ఉప్పట్లో సినిమా కష్టాలు తప్పేలా లేవు.

## వర్మ దెబ్బకి త్రాగుబోతులుగా మారిన హీరోలు



**త్రాగుబోతులకు** రోజు త్రాగటానికి కారణాలు ఉండవు. ఎందుకంటే త్రాగడానికి అలవాటు పడ్డ తరువాత మందే లేనిదే వారు బ్రతకలేరు. కానీ కొంత మంది త్రాగడానికి కారణాలు ఉంటాయి. ఎప్పుడో సరదాకి తాగేవాళ్ళు కూడా ఆ కారణాల వల్ల రోజు తాగే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు ఈ కోవకు చెందిన వారి లిస్టులో హాస్యనటుడు సునీల్, హీరో రవితేజ వచ్చేశారు. సునీల్ మర్యాదరామన్న హిట్ అయిన తర్వాత ఎక్కడికో వెళ్ళాడు పాపం. 'అప్పల్రాజు' దెబ్బకి ఎక్కడో పడ్డాడు. వర్మ దెబ్బకు సునీల్ ఆశల పల్లకి నుండి ముళ్ళ పొందలో పడిపోయాడు. అప్పటి నుంచి ఒక ప్లేస్‌లో ఒంటరిగా తాగటం ఇంటికి వెళ్ళటం చేస్తున్నాడని ఫిలింనగర్‌లో పుకార్లు. ఇప్పుడు కొత్తగా రవితేజ కూడా సునీల్‌తో కలిసి అదే ప్లేసులో త్రాగి వెళుతున్నాడట. రవితేజ 'దొంగల ముఠా'లో నటించినందుకు గాను వర్మ మీద పీకలదాకా కోపంతో ఉన్నాడని ఫిలింనగర్‌లో టాక్. 'దొంగల ముఠా' దెబ్బకు రవితేజ, అప్పలరాజు దెబ్బకి సునీల్ ఇద్దరు కలిసి పెగ్గు పెగ్గుకీ వర్మను తిడుతూ బాటిల్ పూర్తి చేసి. ఇంటికి వెళుతున్నారని పుకార్లు.

## వెనక్కి పరుగెట్టిన గబ్బర్‌సింగ్





**హరీష్** శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ 'గబ్బర్ సింగ్' చిత్రంలో హీరోగా నటించనున్న విషయం తెలిసిందే. ఇది హిందీ 'దబాంగ్'కి రీమేక్ కాగా.. ఇటీవల విడుదలైన పవన్ 'తీన్‌మార్'కి డివైడ్ టాక్ ఉన్నప్పటికీ వసూళ్ల బాగున్నాయి. కావున అతని తర్వాతి సినిమాపై భారీ అంచనాలు ఉంటాయి. అన్ని అంచనాల మధ్య సినిమా చేస్తే ప్రమాదం అని భావించిన హరీష్ శంకర్ 'గబ్బర్ సింగ్' కథని ఇంకా పటిష్టంగా చేయడానికి టైమ్ తీసుకోవాలనుకుంటున్నాడట. పవన్ కళ్యాణ్ నిర్మాతగా హరీష్ శంకర్ దర్శకత్వంలో హై టెక్నికల్ వేల్యూస్‌తో ఈ సినిమా రూపొందుతుందంటున్నారు. అయితే పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నుండి ప్రేక్షకులు, అభిమానులు ఆశిస్తున్న పక్కా కమర్షియల్ ఫిలిం 'గబ్బర్‌సింగ్' భారీ ఎత్తున నిర్మాణం జరుపుకోవడానికి మరికొంత సమయం పడుతుందని. దాంతో విష్ణువర్ధన్ దర్శకత్వంలో పవన్ చేయనున్న 'ది షాడో' ముందు ఆరంభం అవుతుందని వినికిడి.

## రెచ్చిపోనున్న నమిత



**భారీ** అందాల భామ నమిత నుంచి ప్రేక్షకులు ఏం ఆశిస్తారు ? సెంటిమెంట్ అయితే ఆశించరు.. నటన గురించి అస్సలు ఆలోచించరు.. ఆలోచించేదల్లా వెండితెరకు సరిపడా తన భారీ అందాల్ని నమిత ఎలా ఆరబోసేస్తుందనే. ఇప్పుడిదంతా ఎందుకంటే, 'జగదాంబ' అనే టైటిల్‌తో తెరకెక్కుతోన్న సినిమాతో నమిత, తెలుగునాట హల్‌చల్ చేయబోతోంది. పైకి, ఇదో అద్భుతమైన కథ... అంటూ దర్శక నిర్మాతలు చెబుతున్నా, టాలీవుడ్ షకీలాగా 'జగదాంబ' ఈ సినిమాలో అదరగొట్టేయనుందనేది ఇన్‌సైడ్ సోర్సెస్ కథనం. తమిళ తెరపై ఇలాంటి సినిమాలు నమిత చాలానే చేసేసింది. వాటిల్లో కొన్ని తెలుగులో డబ్బింగ్ చిత్రాల రూపంలో విడుదలయ్యాయి కూడా. ఈసారి స్ట్రెయిట్‌గా తెలుగు ప్రేక్షకుల్లో ఓ వర్గాన్ని టార్గెట్ చేస్తూ, నమిత అందాల విందు చేయబోతున్న 'జగదాంబ' సినిమా టాలీవుడ్ షకీలా అన్న బిరుదును ఆమెకు ఫిక్స్ చేసేస్తుందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు కదా.! అన్నట్టు, నమిత నుంచి ప్రేక్షకులు ఏం ఆశిస్తారో.. అన్నీ 'జగదాంబ' సినిమాలో వుంటాయని దర్శక నిర్మాతలు 'అసలు విషయాన్ని' ముందే ఒప్పేసుకున్నారు. ఇక, తెరపై నమిత అందాల ప్రదర్శనతో రెచ్చిపోవడమే తరువాయి.

## మలయాళంకు మకాం మార్చిన మమత..!

ఏటబ్బయా...! అంటూ తెలుగు కుర్రకారును ఆకట్టుకున్న కన్నడి భామ మమతా మోహన్‌దాస్ తెలుగులో అన్నీ రెండో శ్రేణి పాత్రలే పోషించడంతో.. తన మకాం మలయాళ చిత్రసీమకు మార్చేసిందట. బాలీవుడ్ అవకాశాల కోసం గాలం వేయడానికి దర్శకుడు ఇంతియాజ్ అలీ చుట్టూ చక్కర్లు కొట్టినా ప్లాన్ వర్కౌట్ కాలేదు. అందుకని టైమ్ వేస్టు చేసుకోకుండా మలయాళంలో వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ ప్రస్తుతం మలయాళంలో బిజీ తారగా అయిపోయిందట.



# శంకర్ చేతిలో పడితే శంకరగిరి మాన్యాలు పట్టినట్టే...

**చిత్రసీమలో** సెంటిమెంట్స్ అనేవి చాలా బలంగా ఉంటాయి. ఇలాంటి నమ్మకాలు, విశ్వాసాలకు బలం చేకూర్చేలా కొన్ని జరుగుతూ ఉంటాయి కూడా. ప్రముఖ దర్శకులు శంకర్ చిత్రంలో నటించాలని నటులందరూ ఆసక్తి కనబరుస్తుంటారు. కథానాయికలు కూడా శంకర్ చిత్రంలో నటిస్తే బోలెడంత గుర్తింపుని మూటగట్టుకోవచ్చు అనుకొంటారు. శంకర్ సినిమా తరువాత ఆ నాయికలకు భవిష్యత్తు ఉండదని తమిళ సినీ వర్గాలు అంటాయి. అందుకు వాళ్లు చూపించే లెక్కలు కూడా ఉన్నాయి. శంకర్ తొలి సినిమా 'జెంటిల్‌మేన్' నాయిక మధుబాల నుంచి నేటి 'రోబో' నాయిక ఐశ్వర్యారాయ్ వరకూ అందరికీ శంకర్ సినిమా తరువాత విజయాలు దక్కలేదనే చెబుతున్నారు. ఇటీవలి ఉదాహరణలే తీసుకొంటే 'అపరిచితుడు' తరవాత సదా కెరీర్ గ్రాపు పడిపోయింది. ఆ సినిమా చిత్రీకరణలో ఉండగా సదాకి ఎంతో క్రేజ్ వచ్చింది. ఆ తరువాత కొన్ని చిత్రాల్లో నటించింది. ఏదీ విజయం సాధించ లేదు. కన్నడ, తమిళ, హిందీ, తెలుగు సినీ రంగాల్లో తిరిగినా ఎక్కడా కలిసి రాలేదు. ఇక 'శివాజీ' నాయిక శ్రియ విషయానికొస్తే – ఆ సినిమాకి ముందు తెలుగు, తమిళ భాషల్లో అగ్ర నాయికగా కొనసాగిందామె. శివాజీ తరవాత శ్రియని పరాజయాలే పలకరించాయి. తెలుగులో అయితే ఆమె ఐటెమ్ గాళ్‌గానే మిగిలింది. ఇక 'రోబో' తరవాత ఐష్‌కి హిందీలో పరాజయాలు ఎదురయ్యాయి. ఆమె చేతిలో చిత్రాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది.

ఇదంతా శంకర్ మహిమే అంటున్నారు.





# తేజ సావిత్రి లేనట్లే...

**దర్శకుడు** తేజ సినిమా అనగానే దానిపై పలురకాల అనుమానాలు వస్తాయి. ఒకసారి అంతా కొత్తవారితో తీస్తానంటాడు. ఉత్సాహం ఉన్నవారు తనను కలవమని ఆహ్వానిస్తాడు. హంగామా చేస్తాడు. కొద్ది రోజుల తర్వాత చావుకబురు చల్లగా చెప్పేస్తాడు. కొత్తవారితో సినిమా ప్రస్తుతం చేయడం లేదని ప్రకటిస్తాడు. కొద్ది రోజుల తర్వాత మరో ప్రకటన వస్తుంది. ఓ అగ్రహీరోతో తేజ సినిమా చేయబోతున్నాడంటూ. ఈ వార్త కూడా కొద్ది రోజులే. మళ్లీ ఎప్పటిలాగే ఆ అగ్రహీరో సినిమా సైతం లేదనే వార్త వెలువడుతుంది. తేజ విషయంలో గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్న తంతు ఇది. కొత్తవారితో తీసి మంచి విజయాలు సాధించిన ఆయన ఇప్పుడు సినిమా చేయడమే గగనమైంది. కొత్తవారికి నిజాయితీగా అవకాశాలు కల్పిస్తాడనుకుంటే అదీ నెరవేరడం లేదు. వెంకటేష్‌తో 'సావిత్రి' సినిమా చేస్తాడని ప్రచారం జరిగింది. హీరోయిన్ ఎంపిక కోసం కసరత్తు చేశారు. ఇప్పుడేమో అసలు సావిత్రి సినిమానే లేదని ఫిల్మ్‌నగర్ సమాచారం. ప్రయోగాలు చేయడం ఇష్టంలేక వెంకటేశ్ ఈ సినిమా చేయడానికి అయిష్టత వ్యక్తం చేశాడని అంటున్నారు. ఇప్పుడు తేజ ఏం చేస్తాడే? మళ్లీ కొత్తవారితో సినిమా అంటాడేమో! వేచిచూడాలి.



# ఎక్స్‌పోజింగ్‌కు రెడీ....

షాజాన్ పదాంసీకి తెలుగులో ఈ మధ్య అంటే 'ఆరెంజ్' చిత్రం తర్వాత వచ్చిన ఆఫర్లు అంత ఆసక్తికరంగా లేవట. అందుకే బాలీవుడ్ మీదనే దృష్టి వుంచానంటోంది. బాలీవుడ్లో బిజీగా వున్నప్పటికీ తెలుగులో గాని తమిళంగానీ మంచి ఆఫర్లు వస్తే అడ్జెస్ట్ చేసుకుని నటించాలని ఉత్సాహం చూపుతోంది హుషారుగా అందంగా కనిపించే షాజాన్ పదాంసీ. అతి తక్కువ దుస్తులు ధరించి మరింత ఎక్కువగా ఎక్స్‌పోజ్ చేయడానికి అభ్యంతరం లేదని, అలా కూడా తన తనువు అందంగా ఆకర్షణీయంగా వీక్షకులకు కనిపిస్తోందని అంటోంది. అంతేకాదు... ఉన్న అందాలు బహిర్గత పరచడంలో తప్పలేదని కూడా అంటోంది. ఇతివృత్తపరంగా గాని, సన్నివేశపరంగా గాని పెదవులతో పెదవులు కలిపి ముద్దాడే సన్నివేశాల్లో నటించడానికి కూడా అభ్యంతరం లేదని షాజాన్ పదాంసీ అంటోంది. అంటే విప్పి చూపించడానికి ఈ అమ్మడు పచ్చజెండా ఊపేసిందన్నమాట.



# వేణుకు హిట్టు దక్కేదెప్పుడో?

**కొంత** కాలంగా హీరో వేణు కెరీర్ మెల్లగా సాగుతోంది. లోగడ ఉన్నంత స్పీడ్‌గా సినిమాలు లేవు. పలు చిత్రాలు తెచ్చిపెట్టిన ఫెయిల్యూర్లే ఇందుకు కారణం. అసలు తనను ఇంతవాణ్ణి చేసింది ఎస్.పి.ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ. గతంలో ఆ సంస్థ తీసిన 'స్వయంవరం' చిత్రం ద్వారానే వేణు హీరోగా పరిచయమయ్యాడు. ఇంకా 'చిరునవ్వుతో' వంటి పలు చిత్రాలను ఆ సంస్థ తీసిన విషయం తెలిసిందే. అయితే చాలాకాలంగా బయటి చిత్రాలు చేస్తూ వస్తున్న వేణుకు వరుస ఫెయిల్యూర్లు తలబొప్పి కట్టించాయి. కెరీర్‌ను తిరిగి ఎలాగైనా మలుపు తిప్పుకోవాలని ఆయన ఎంతగానో ఆలోచిస్తున్నారు. తన మాతృసంస్థ ఎస్.పి. ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఇప్పుడు ఆయన ఓ చిత్రం చేస్తున్నారు. పబ్లిసిటీ లేకుండానే ఈ చిత్ర నిర్మాణం సాగిపోతోంది. వేణు సరసన కమలనీముఖర్జీ నటిస్తోంది. వీరిద్దరూ 'గోపి గోపిక గోదావరి' చిత్రంలో నటించారు. ఈ తాజా చిత్రానికి 'రామాచారి... వీడు...పెద్ద గూఢచారి' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. మరి ఈసారి రామాచారి అయినా వేణును గోదావరి గట్టెక్కిస్తాడో లేదో చూద్దాం.

# టాలీవుడ్ హీరోలు - కాంబినేషన్లు



కొన్ని కాంబినేషన్స్‌లో సినిమా వస్తోందంటే ప్రేక్షకుల్లోనూ ఓ ఆసక్తి. సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గరుంచే అంచనాలు మొదలవుతాయి. షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమయ్యేనాటికి ఆ అంచనాలు ఆకాశాన్ని తాకుతుంటాయి. ముఖ్యంగా మాస్ ఇమేజ్ కలిగిన హీరోలతో సినిమాలు చేయడం, వారి అభిమానులను మెప్పించడం దర్శకులకు ఒక రకంగా కత్తిమీద సామే. అందుకే కథ ఎన్నుకోవడం దగ్గర నుంచి ప్రతి దశలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అంచనాలు అందుకోవడానికి. అభిమానుల ఆదరాభిమానాలు పొందడానికి దర్వకులు కృషి చేస్తుంటారు. మీరోలు సైతం తమ అభిమానుల్ని సంతృప్తి పరచడానికి ఎటువంటి సాహసాలు చేయడానికైనా వెనుకాడటం లేదు. తెలుగు సినిమా బడ్జెట్ కనీవినీ ఎరుగని రీతిలో పెరగడం, దానికి తోడు మార్కెట్ పరిధి విస్తృతం కావడంతో సరికొత్త బ్యాక్‌డ్రాప్‌లో భారీ చిత్రాలు నిర్మితమవుతూ ప్రేక్షకులకు కనువిందు చేస్తున్నాయి. నిర్మాణంలో ఉండి ఆసక్తి రేకెత్తిస్తున్న అలాంటి కాంబినేషన్స్‌పై ప్రత్యేక కథనం.









## బాలకృష్ణ

బాలకృష్ణ నటిస్తున్న రెండు సినిమాలు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. ఆ రెండు చిత్రాల దర్శకులతోనూ బాలకృష్ణ తొలిసారిగా పని చేస్తున్నాడు. తన తండ్రి, మహా నటుడు ఎన్టీఆర్ నటించిన రెండు చిత్రాలకు దర్శకత్వం వహించిన బాపు దర్శకత్వంలో 'శ్రీరామరాజ్యం' సినిమాలో ఆయన రామునిగా నటిస్తున్నారు. ఎన్టీఆర్ ఖ్యాతిని ఇనుమడింపచేసిన 'లవకుశ' సినిమా ప్రేరణతో రూపుదిద్దు కుంటున్న ఈ చిత్రం షూటింగ్‌లో పాల్గొంటున్నాడు బాలకృష్ణ. అలాగే పరుచూరిమురళీ దర్శకత్వంలో బాలకృష్ణ నటిస్తున్న చిత్రం కూడా నిర్మాణదశలో వుంది. 'శ్రీరామ రాజ్యం' చిత్రంలో సాత్విక పాత్రను పోషిస్తుండగా, రెండో చిత్రంలో పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తున్నాడు. ఈ రెండు సినిమాలమీద అభిమానుల అంచనాలు భారీగానే ఉన్నాయి.

## నాగార్జున

తన కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన పాత్రలను చేస్తున్న నాగార్జున తాజా చిత్రం 'రాజన్న' అనేక విజయ వంతమైన చిత్రాలకు రచన చేసిన విజయేంద్రప్రసాద్ ఈ చిత్రానికి దర్శకుడు. ప్రజల్ని ఇబ్బందుల్ని గురిచేస్తున్న రజాకార్లపై తిరుగుబాటు చేసే యోధుని పాత్రను ఇందులో నాగార్జున చేస్తున్నాడు. 'రాజన్న' లోని యాక్షన్ సన్నివేశా లను రాజమౌళి రూపకల్పన చేస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు బారీ స్థాయిలో ఉన్నాయి. ఓ డిఫరెంట్ గెటప్‌తో నాగార్జున అభిమానుల్ని అలరించనున్నాడు. ఆయన నటించే మరో సినిమా 'ఢమరుకం' పాటల చిత్రీకరణతో ప్రారంభం కానుంది.

## మహేష్‌బాబు

అందరి దృష్టి ఇప్పుడు మహేష్‌బాబు నటిస్తున్న 'దూకుడు' చిత్రం మీదే ఉంది. శ్రీను వైట్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో కూడా అంచనాలు భారీగానే ఉన్నాయి. శరవేగంతో చిత్రాన్ని పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే తపనతో మహేష్‌బాబు కృషి చేస్తున్నారు. సమంతా కథానాయిక. ఎంటర్‌టైన్‌మెంట్ మిక్స్ చేసి మాస్ సినిమాలు తీయడంలో పేరొందిన శ్రీను వైట్ల కూడా కసితో ఈ చిత్ర విజయానికి కృషి చేస్తున్నాడు.

## ఎన్టీఆర్

ప్రస్తుతం ఎన్టీఆర్ రెండు సినిమాలు చేస్తున్నాడు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం ఒకటి, సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో తయారవుతున్న సినిమా మరొకటి. ఈ రెండు సినిమాలపై భారీ అంచ నాలు ఉన్నాయి. ఒకదానిని మించి మరో సినిమా ఉండేలా ఇద్దరు దర్శకులూ కృషి చేస్తున్నారు. వీటిల్లో ఏ సినిమా ముందు విడుదలవుతుందోనని ప్రేక్షకులు కూడా ఆశగా ఎదురుచూస్తున్నారు.

## పవన్‌కళ్యాణ్

పవన్‌కళ్యాణ్ నటించిన 'తీన్‌మార్' చిత్రం ఇటీవలే విడుదలైంది. ఈ సినిమా తర్వాత పవన్‌కళ్యాణ్ నిర్మించే సొంత సినిమా 'గబ్బర్‌సింగ్' ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ తరువాత విష్ణువర్ధన్ దర్శకత్వంలో 'షాడో'లో నటిస్తున్నాడు. అంతేకాదు.... కొండా కృష్ణంరాజు నిర్మిస్తున్న 'జీసస్' కథ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రంలో కూడా పవన్ కళ్యాణ్ నటించనున్నాడు.

## వెంకటేష్

విభిన్న పాత్రలను చేస్తున్న మరో విలక్షణ హీరో వెంకటేష్ నటించే తాజా చిత్రం షూటింగ్ ఉగాది రోజున ప్రారంభమైంది. ఆయన ఇమేజ్‌కి సరిపోయే కథతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి గోపీచంద్ దర్శకుడు. త్రిష కథానాయిక. వెంకటేష్‌ని అభిమానించే ప్రతి ఒక్కరూ ఈ సినిమాపై అప్పుడే అంచనాలు ఏర్పరచుకుంటున్నారు.

## అల్లు అర్జున్

'ఆర్య' వంటి డిఫరెంట్ లవ్ స్టోరీ చేసిన అల్లు అర్జున్‌ని 'బన్నీ' విజయంతో మాస్ ప్రేక్షకులకు పరిచయం చేసిన దర్శకుడు వి.వి.వినాయక్. అందుకే చాలా కాలం గ్యాప్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న 'బద్రీనాథ్' సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. వాటిని అందుకోవడానికి వినాయక్, అల్లు అర్జున్ విశేషంగా కృషి చేస్తున్నారు. తమన్నా కథానాయికగా నటిస్తోంది. యాక్షన్ మిక్స్ చేసిన లవ్ ఎంటర్‌టైనర్ ఇదని వినాయక్ అంటున్నాడు.

## ప్రభాస్

'డార్లింగ్' సినిమాతో ఫ్యామిలీ ఆడియన్స్‌కి దగ్గరైన ప్రభాస్ చేసిన మరో డిఫరెంట్ ఫిలిం 'మిస్టర్ పర్‌ఫెక్ట్'. ఈ సినిమాలో కొత్త ప్రభాస్ కనిపిస్తాడని దర్శక నిర్మాతలు చెబుతున్నారు. తనకు వచ్చిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి దర్శకుడు దశరథ తీవ్రంగా కృషి చేస్తున్నాడు. త్వరలో విడుదలౌతున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి. అయితే ప్రభాస్‌కు 'ఛత్రపతి'తో స్టార్ ఇమేజ్ తెచ్చిపెట్టిన రాజమౌళి ఈ సంవత్సరాంతంలో ప్రభాస్‌తో మరో సినిమా చేయను న్నాడు. ఆ సినిమా ఎప్పుడొస్తుందా అని ప్రభాస్ అభిమాను లంతా ఎదురుచూస్తున్నారు.

## రవితేజ

ఎంటర్‌టైనింగ్ పాత్రలతో ఆడియన్స్‌కి దగ్గరైన రవితేజ తాజా చిత్రం 'వీర'. దర్శకుడు రమేష్‌వర్మకు నిజంగా ఇది మంచి అవకాశమే. తొలిసారిగా ఓ పెద్ద హీరోతో పనిచేసే అవకాశం రావడంతో పరిశ్రమలో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకోవాలనే లక్ష్యంతో రమేష్‌వర్మ కృషి చేస్తున్నారు. మూడు పాటలు మినహా పూర్తయిన ఈ చిత్రం మేలో విడుదల కానుంది.




# మహేష్ దెబ్బకు మైండ్ బ్లాంక్ అయ్యిందా?



**హిందీలో** అగ్ర చిత్ర నిర్మాణ సంస్థగా వెలుగొందుతున్న యుటీవీ త్వరలో తెలుగు చిత్ర రంగంలోకి పూర్తి స్థాయిలో ప్రవేశించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. గతంలో అతిథి చిత్రానికి నిర్మాణ భాగస్వామ్యం తీసుకున్న యుటీవీ ఆ సినిమాతో చేదు అనుభవాన్ని చవిచూసింది. అయితే ఈసారి పకడ్బందీ పథక రచనతో తిరిగి తెలుగు చిత్ర రంగంలో పాదం మోపేందుకు చూస్తోంది. హిందీ తర్వాత భారతదేశంలో అతి పెద్ద పరిశ్రమ అయిన టాలీవుడ్ మార్కెట్ పరిధి చూసి యుటీవీ ఇక్కడ సెటిలవ్వాలని చూస్తోంది. అందుకే అప్పట్లో మహేష్‌తో 'అతిథి' సినిమా సందర్భంగా తెగ ఉత్సాహం చూపించింది. కానీ మన సూపర్‌స్టార్ దిమ్మతిరిగిపోయేలా దెబ్బ కొట్టడంతో మళ్లీ టాలీవుడ్‌పై దృష్టి సారించలేకపోయింది. ఇప్పుడు రవితేజతో సినిమా చేసేందుకు యుటివి ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. రవితేజలాంటి సేఫ్టీ హీరోతో కనుక ఎంటర్ అయితే సేఫ్‌గా జర్నీ స్టార్ట్ చేయవచ్చునని, సక్సెస్‌ఫుల్‌గా బయ్యర్స్‌ని ఎట్రాక్ట్ చేయవచ్చునని యుటీవీ చూస్తోంది. కార్పొరేట్ సంస్థలు గతంలో తెలుగులో సినిమాలు తీసి చేతులు కాల్చుకున్న నేపథ్యంలో ఈ మాస్ రాజా రవితేజ యుటివి వారికి ఎంతవరకు బ్రేక్ ఇస్తాడనేది చూడాలి.

# జయంత్ మెగా క్యాంప్‌లో ఫిక్సయిపోయినట్టేనా?

**'తీన్‌మార్'** సినిమా హిట్ టాక్ కాస్తా, జయంత్‌ని కొన్నాళ్ళపాటు మెగా క్యాంప్‌లోనే వుండేలా అతన్ని ఫిక్స్ చేసేస్తోందిట. 'ఆరెంజ్' సినిమాతో అల్లల్లాడిపోయిన చరణ్‌ని జయంత్ డైరెక్ట్ చేయబోతున్నాడంటూ ఓ తాజా వార్త మెగా కాంపౌండ్‌లో సంచరిస్తోంది. 'బావగారూ



బాగున్నారా', 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' సినిమాల్ని చిరంజీవితో రూపొందించిన జయంత్‌కి, మెగా కాంపౌండ్‌లో మంచి రికార్డే వుంది. ఆ రికార్డుని తాజాగా 'తీన్‌మార్'తో మెరుగుపర్చుకున్న జయంత్, చరణ్‌తో సినిమా చేయడం దాదాపు ఖాయమైపోయినట్టేనట. చరణ్‌తో పాటుగా అల్లు అర్జున్ సైతం జయంత్‌తో సినిమా చేయడానికి ఆసక్తి చూపుతున్నాడనేది మరో హిట్ గాసిప్. అన్నట్టు, ఇదే సెంటిమెంట్‌ని చిరంజీవీ నమ్మితే, ఎలాగూ సినిమాల్లోకి రీ-ఎంట్రీ ఇవ్వదున్నాడుగనుక చిరంజీవి తానూ జయంత్‌తో 150వ సినిమాకి రెడీ అయిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.




# రాజు ఎంతవరకు పర్‌ఫెక్ట్?

**నూతన** దర్శకులను పరిచయం చేస్తూ.. సినిమాలు రూపొందించే దిల్‌రాజుకు తెలుగు సినీ పరిశ్రమతో పాటు ఆడియన్స్‌లో కూడా విశిష్ట స్థానం ఉంది. దిల్‌రాజు జడ్జిమెంట్ పర్‌ఫెక్ట్‌గా ఉంటుందని, ఆయన సినిమాల్లో ఎంతో కొంత కొత్తదనం ఉంటుందని అందరి నమ్మకం. అయితే మొదట్నుంచి తాను నిర్మించే ప్రతి సినిమా కథ విషయంలో అంతో ఇంతో ఇన్‌వాల్వ్ అయ్యే రాజు.. ఈసారి ఓ అడుగు ముందుకేసి మిస్టర్ ఫర్‌ఫెక్ట్‌కు ఏకంగా పూర్తికథను అందించాడు. ఆయన మదిలో మెదిలిన ఓ లైన్‌ను రచయితల చేత డెవలప్ చేయించి మిస్టర్ పర్‌ఫెక్ట్‌గా నిర్మించాడు. ప్రభాస్ హీరోగా దశరథ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంతో దిల్‌రాజు రచయితగా ఎంతవరకు పర్‌ఫెక్టో ఈ సినిమా ఫలితం తేల్చనుంది.

# బడ్జెట్ ఎవడికి కావాలి...? సరుకు ఉండాలి కానీ...




**అంత** ఖర్చు పెట్టాం, ఇన్ని కోట్లు పెట్టాం అని చెప్పుకోవడం ఇటీవల ఫ్యాషన్‌గా మారిపోయింది. బడ్జెట్ ఎంతయినా ప్రేక్షకుడు అంతిమంగా చూసేది కంటెంట్ మాత్రమేనని చాలా చిత్రాలు నిరూపించాయి. కంటెంట్‌తో పాటు క్వాలిటీ బాగుంటే మగధీర, అరుంధతిలాంటి భారీ విజయాలొస్తాయి. అంతే తప్ప కేవలం ఖర్చు మాత్రమే పెడితే, ప్రేక్షకుడు కనికరించి టికెట్ కొనడు. ఖర్చు మాత్రమే పెట్టి తమ సినిమాకి అదే శ్రీరామరక్ష అవుతుందని అనుకున్న నిర్మాతలకి ఇటీవల గట్టి దెబ్బలే తగిలాయి. అనగనగా ఓ ధీరుడు, పులి, ఆరెంజ్, ఖలేజా అన్నీ కూడా బడ్జెట్ ఎక్కువ మేటర్ తక్కువ సినిమాలనిపించుకున్నాయి. అన్నీ కూడా ఒక దానిని మించి మరొకటి సూపర్ ఫ్లాపయ్యాయి. తాజాగా శక్తి కూడా ఈ లిస్టులో చేరింది. సినిమా విడుదలకి ముందు 'తెలుగు చలన చిత్ర చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం' అంటూ అశ్వనీదత్ అదే పనిగా పాఠం అప్పజెప్పాడు. కానీ ప్రేక్షకులకి అదేమీ తలకెక్కలేదు. 'సినిమా బాగుందా లేదా? టికెట్ డబ్బులకి సరిపడా వినోదగం గిట్టుబాటు అయిందా లేదా?' అన్నదే వాళ్లకి కావాలి. అంతే తప్ప అయిదు రోజుల్లో తీసినా, అయిదు సంవత్సరాల్లో తీసినా, ఆరు లక్షల్లో తీసినా, అరవై కోట్లు ఖర్చు పెట్టినా వాళ్లకి ఏమీ ఫరక్ పడదు. ఎంత ఖర్చు పెట్టిన సినిమాకైనా ప్రేక్షకుడు వెచ్చించే డబ్బులు అవే అయినప్పుడు బడ్జెట్ ఎవడిక్కావాలి? సరుకెంత ఉందనేదే వాళ్ల తలకెక్కుతుంది. తక్కినదంతా పబ్లిసిటీ గిమ్మిక్కులకి తప్ప పైసాకి పనికిరాదు.









# రెడ్ కార్పెట్ పరచిన భావన..

**ఒంటరి,** మహాత్మ తదితర చిత్రాల్లో నటించిన భావనకి మంచి నటిగా పేరయితే వచ్చింది కానీ ఆశించిన బ్రేక్ మాత్రం దక్కలేదు. తమిళ, కన్నడ భాషల్లోను అదృష్టాన్ని పరీక్షించుకుని భంగపడ్డ భావన ఇన్నాళ్లు కూడగట్టుకున్న గాళ్ నెక్స్‌ట్ డోర్ ఇమేజ్‌కి ఒక్క కిక్ ఇచ్చింది. ఒకేసారి గ్లామర్ అవతారంలో కనిపిస్తూ మురిపిస్తోంది. రీసెంట్‌గా భావన రిలీజ్ చేసిన పోర్ట్‌ఫోలియో స్టిల్స్ ప్రస్తుతం ఇంటర్నెట్ అంతా సంచరిస్తున్నాయి. హాట్ భావన అంటూ ట్యాగ్స్ అయితే బాగానే తగిలించి వ్యూయర్స్‌ని ఎట్రాక్ట్ చేస్తున్నారు కానీ అలా ఆకర్షితులౌతున్న వారిలో ఎవరైనా నిర్మాతలున్నారా అని. అయితే భావన ఈ తిప్పలన్నీ పడుతోంది దక్షిణాదిలో అవకాశాల కోసం కాదట. బాలీవుడ్ జనాలంతా ఇప్పుడు దక్షిణాది సుందరీమణుల కోసం పోటీలు పడుతున్నారు కాబట్టి 'నేను రెడీ' అనే సంకేతాలు ఇవ్వడానికిలా ముస్తాబైందట. ఉట్టి, స్వర్గం పదాలున్న సామెత ఏదైనా గుర్తొస్తుందా మీకు ?

# పవన్ జీసెస్ క్రైస్ట్ అటకెక్కిందా?



పవన్‌కళ్యాణ్ కీలక పాత్రధారిగా 'జీసస్‌క్రైస్ట్' అనే సినిమా రూపొందిన విషయం తెలిసిందే. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో కొండ కృష్ణంరాజు ఈ చిత్రాన్ని నిర్మించాడు. ఇప్పటికే ఈ చిత్రం ఆరంభమయ్యి చాలా కాలమయ్యింది. కానీ ఈ సినిమా అసలు ఎప్పుడు విడుదలవ్వనుందనే విషయం మాత్రం తెలియడం లేదు. పవన్‌కళ్యాణ్ 'గబ్బర్‌సింగ్', 'షాడో' సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే 'జీసస్ క్రైస్ట్' రచయిత జె.కె.భారవి తన కొత్త చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఒకవేళ 'జీసస్ క్రైస్ట్' సినిమా పూర్తయ్యిందా లేక ఇంకా వర్క్ బ్యాలెన్స్ ఉందా... అసలు ఈ సినిమా ఎప్పుడు విడుదలవుతుంది లాంటి విషయాలను ఈ చిత్ర నిర్మాత కొండా కృష్ణంరాజు చెప్పాల్సిందే. ఎందుకంటే అటు నిర్మాత కానీ.. ఇటు పవన్ కళ్యాణ్ కానీ ఆ సినిమా పేరే ఎత్తడం లేదు మరి...!

# ప్రియమణి రొమాన్స్



**'యమదొంగ'** చిత్రంలో ఎన్టీఆర్‌తో జతకట్టిన ప్రియమణి మరోసారి ఈ నందమూరి అందగాడితో జతకట్టడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం తెలుగులో సినిమాలు లేక ఖాళీగా ఉన్న ఈ భామకి ఇది మంచి ఆఫరే అని చెప్పాలి. అందాలు ఆరబోయడంలో ఎటువంటి పరిమితులు లేని ఈ కేరళ భామ ఇటీవలే హాట్ హాట్‌గా ఫోటోసెషన్ కూడా చేయించుకుంది. ఇక ఆ ఫోటోలు ఎన్టీఆర్ దృష్టిలో పడ్డాయేమో.. వెంటనే తారక్ తన తాజా చిత్రంలో ప్రియమణికి హీరోయిన్‌గా ఛాన్స్ ఇచ్చాడని ఫిల్మ్‌నగర్‌లో వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్, బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న చిత్రంలో ప్రియమణి హీరోయిన్‌గా ఎంపికయ్యిందని సమాచారం. శృతిహాసన్ మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో ప్రియమణికి దక్కింది రెండో హీరోయిన్ ఛాన్సే. అయితే మాత్రం ఏంటి... విప్పిచూపించడంలో తనేముందుంటుంది కాబట్టి... శృతి ఉన్నా ఒకటే... లేకపోయినా ఒకటే... వచ్చే క్రేజ్ అంతా ఈ అమ్మడిదే...

# అబ్బాయ్‌కి ఫ్లాపిచ్చిన బాబాయ్





**ఎన్టీఆర్** తాజా చిత్రం శక్తి ఇటీవల విడుదలై మొదటి షోకే డిజాస్టర్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంపై నిర్మాత దర్శకులు ఎంతో ఆశలు పెట్టుకున్నప్పటికీ సెకెండాఫ్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఈ ఫ్లాప్‌కు ముఖ్య కారణమైంది. అయితే ఈ ఫ్లాష్ బ్యాక్‌లో కనపడే ఎన్టీఆర్ గెటప్, విగ్గు వంటివి ఆ ఎపిసోడ్‌ని నీరుకార్చాయన్నది నిర్వివాదాంశం. అయితే ఆ గెటప్ వెనక బాలకృష్ణ హస్తం ఉందని ఇప్పుడు వినపడుతోంది. ఎందుకంటే బాలకృష్ణ దగ్గరుండి మరీ ఆ విగ్గుని, పాతాళభైరవినాటి ఎన్టీఆర్ గెటప్‌లా ఉండాలని కాష్ట్యూమ్స్‌ని సజెస్ట్ చేసాడని చెప్పుకుంటున్నారు. మెహెర్ రమేష్‌కు మేకప్ వారు సూచించిన మొదటి విగ్గుని కాదని ప్రత్యేకంగా బాలకృష్ణ చెప్పి మరీ ఈ విగ్గుని రెడీ చేయించాడని, ఎన్టీఆర్ కూడా తన బాబాయ్ మాచనను శిరసావహించి అభిమానులకు శిరోభారం తెచ్చిపెట్టాడని అంటున్నారు. ముఖ్యంగా బాలకృష్ణ కూడా రకరకాల విగ్గులు వాడటమే కాకుండా జానపదం, పౌరాణికం వంటివి చేసిన అనుభవంతో ఆ సలహా ఇచ్చాడని, అది వికటించిందని చెప్పుకుంటున్నారు. మొత్తానికి అబ్బాయికి బాబాయ్ మంచి గిఫ్టే ఇచ్చాడన్నమాట.

# ఎన్టీఆర్‌ను కొట్టిన రవితేజ



**భద్ర** సినిమాతో దర్శకుడైన బోయపాటి శ్రీను, బాలకృష్ణతో 'సింహ' సినిమా తెరకెక్కించి టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్‌లో ఒకడైపోయాడు. ఏం లాభం..? సింహ తర్వాత ఇప్పటిదాకా బోయపాటి తదుపరి ప్రాజెక్ట్ ఫైనలైజ్ కాలేదు. ఆ మధ్య జూ ఎన్టీఆర్‌తో ఓ సినిమా లాంఛనంగా ప్రారంభమైనా అదిప్పుడు కష్టాల్లో పడిందట. ప్రస్తుతం సురేందర్ రెడ్డితో ఓ సినిమాకి కమిట్ అయిన ఎన్టీఆర్, 'శక్తి' దెబ్బతో కన్ఫ్యూజన్‌లో పడిపోయాడు. ఆ కన్ఫ్యూజన్ కారణంగానే బోయపాటిని ఎన్టీఆర్ లెక్కచేయట్లేదనీ, దాంతో డీలాపడ్డ బోయపాటి, ఎన్టీఆర్‌కి చెప్పిన కథనే రవితేజకు వినిపించాడని, రవితేజ బోయపాటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడనీ ప్రచారం జరుగుతోంది టాలీవుడ్‌లో. పోన్లే.. ఇలాగైనా బోయపాటి కెరీర్ ముందుకెళ్తుందంటూ బోయపాటి గురించి కామెంట్లు వేసుకుంటున్నారు టాలీవుడ్ జనం.

# జేజమ్మతో రాజమౌళి మరో బ్లాక్ బస్టర్ సినిమా

**నాని,** సమంతలతో 'ఈగ' సినిమాని రూపొందిస్తోన్న రాజమౌళి, ఆ సినిమా తర్వాత ప్రభాస్‌తో ఓ సినిమా తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. అయితే ప్రభాస్ సినిమా తర్వాతగానీ, లేదంటే ప్రభాస్ సినిమాకన్నా ముందుగానీ అనుష్కతో ఓ సినిమా తెరకెక్కించేందుకు రాజమౌళి సన్నాహాలు చేస్తున్నారట. విక్రమార్కుడు సినిమాలో అనుష్కను అందాల బొమ్మగా చూపించిన రాజమౌళి, మళ్ళీ అనుష్కపై కన్నేశాడు. వెరైటీగా ప్రయత్నిస్తున్న రాజమౌళి అనుష్క కోసం ఒక కథను తయారు చేశాడు. కోడి రామకృష్ణ అనుష్కను జేజమ్మగా మార్చి ప్రేక్షకులతో జై కొట్టించుకున్నాడు. మళ్లీ అంతటి పవర్ ఫుల్ హీరోయిన్ ఓరియెంటెడ్ కథ ఇప్పటివరకు రాలేదు. ఇప్పుడు అలాంటి పవర్ ఫుల్ స్క్రిప్ట్‌నే తయారు చేసాడు రాజమౌళి. కర్తవ్యం సినిమాలో విజయశాంతి నటనకు దాసోహమైన అనుష్కకు అలాంటి సినిమా అయితే మంచి గుర్తింపు తెస్తుందని భావిస్తుండగా రాజమౌళి అలాంటి స్క్రిప్టునే సిద్ధం చేస్తున్నాడని సమాచారం. అయితే షూటింగులున్నా, లేకపోయినా కూడా ఎప్పుడూ హైదరాబాదులోనే వుండే కథానాయిక అనుష్క మొన్న ఆదాయపు పన్ను శాఖ వాళ్లు చేసిన దాడితో హైదరాబాదు మీద అలిగి బెంగుళూరు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అక్కడ రిలాక్స్ అవుతూ, హాలీడేని ఎంజాయ్ చేస్తోంది. ఇదిలా ఉంటే, ఈ మంగుళూరు బ్యూటీ నటించిన రెండు తమిళ సినిమాలు రిలీజ్‌కి సిద్ధమవుతున్నాయి. తెలుగులో వచ్చిన 'వేదం' సినిమా రీమేక్ అయిన 'వానం', విక్రంతో చేసిన మరో సినిమా రిలీజ్ అవుతున్నాయి. అలాగే, తెలుగులో నాగార్జునతో చేస్తున్న 'ఢమరుకం', ప్రభాస్‌తో చేస్తున్న 'రెబెల్' సినిమాల షూటింగులు కూడా త్వరలో మొదలు కానున్నాయి. మరి రాజమౌళి సినిమా ఎప్పుడు ప్రారంభమౌతుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగక తప్పదు.

# సినీ ఎన్‌కౌంటర్

## హీరోయిన్స్ స్పెషల్



టైరు కొంటే కారు ఫ్రీ... పట్టాలు కొంటే రైలు ఫ్రీ... ఇలాంటి ఆఫర్లు సూపర్‌గా కనిపిస్తాయి కదూ. మేం చెప్పేది మాత్రం కనిపించే ఆఫర్ కాదు - కవ్వించే ఆఫర్. ఔనండీ 'టిక్కెట్ కొంటే కిక్కు ఫ్రీ' అన్నామనుకోండీ... థియేటర్ల ముందు క్యూలూ ఆర్లూ కట్టేయరూ. పర్‌సపోజ్... 'రాజ్' సినిమాకి వెళ్లారనుకోండీ... ప్రియమ 'మణి' మెరుస్తుంది... విమలారామన్ మురిపిస్తుంది. జంట అందాల్ని ఫ్రీగా చూసేయొచ్చన్నమాట. అప్పల్రాజులో సునీల్ వీర కామెడీ ఎలాగూ ఉంటుందిగానీ స్వాతి మాత్రం పద్ధతిగా కనిపిస్తుందని మీరు ఫీలైపోతారేమో!?



సాక్షిని చూసి మీరు కామెడీ సినిమాకి వచ్చామన్న సంగతి మర్చిపోతారు. 'ఏ' సర్టిఫికెట్‌కి ఏ మాత్రం తీసిపోని అందాల్ని చూసి మూర్ఛపోతారు. ఆ సినిమాలో ఇంకా గరమ్‌గరమ్‌గా ఉంటుందట. ఏసీ థియేటర్లో మీకు ఉక్కబోత ఫ్రీ, కావాలంటే వర్మ గ్యారెంటీ, దీక్షాసేథ్, తాప్సీలు మీరేమీ కొనకొండానే అన్నీ ఉచితం అని చెప్తారుగానీ... అంతా ఉత్తిదే! వాళ్ల సినిమాలకూ టికెట్ కొనాల్సిందే. ఛార్మి భయపెడుతుందని 'మంగళ'కి వెళ్లామనుకోండీ, ఓ పక్క చెమటలు పట్టిస్తూనే - 'ఐస్... ఐస్' అంటూ నైస్‌గా కూల్ చేస్తుంది. రెండోదానికి సెపరేటుగా రేటేం ఉండదు. మీకు మాత్రం ఫ్రీ... ఫ్రీ... ఫ్రీ... ఎన్ని ఆఫర్లున్నాయో చూశారా? ఇంకెందుకు ఆలస్యం. ఈ అవకాశం ఈ పేజీ మీ చేతిలో ఉన్నంతవరకే. ఇంకొకరు లాక్కునేలోగా త్వరపడండి.



# మీ కోసం ఫ్రీ... ఫ్రీ... ఫ్రీ...







సినీ ఎన్‌కౌంటర్
ఈ ఇద్దరు హీరోలు...
ఆ ఇద్దరు హీరోయిన్లతో
బూతు సినిమాల
స్పెషలిస్ట్‌గా మహిళా నిర్మాత
ఆ నగ్న చిత్రానికి క్రేజ్...
బాల అరుంధతి